
అనుదినం జనస్వరం
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రిభువనగిరి
1
సోమవారం 02 జనవరి 2023

భీమ్ గోరేగావ్ విజయ్ దివాస్ దినోత్సవం

నవతెలంగాణ-ఆలేరుటౌన్

మండలకేంద్రంలో ఆదివారం మాల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో భీమ్ గోరేగావ్ విజయ దివాస్ 205వ దినోత్సవం నిర్వహించారు.డాక్టర్ బీఆర్.అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలేశారు.ఈ కార్యక్రమంలో సంఘం అధ్యక్షులు చికిలంశ్రీనివాస్, ప్రధానకార్యదర్శి బొడ్డు మహేష్, గౌరవ సలహాదారులు తమ్మడి పద్మారావు, బొమ్మల నర్సింహారావు, సమన్వయకర్త కొత్త కృష్ణ,సోషల్ మీడియా ఇన్‌చార్జి న్యాతకాని ఎల్లేష్ తదితరులు పాల్గొన్నారు.



పతంగులు పంపిణీ

నవతెలంగాణ-భువనగిరి

నూతన సంవత్సరం 2023 రాబోవు సంక్రాంతి పండుగ సందర్భంగా భువనగిరి పట్టణంలోని హనుమాన్ వాడలో కీర్తిశేషులు కొలుపుల మల్లేశం వెంకటమ్మ జ్ఞాపకార్థం బీఆర్ఎస్వీ నాయకులు కొలుపుల విశ్వక్ ఆధ్వర్యంలో ఆదివారం పతంగులు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో యాదాద్రి భువనగిరి జిల్లా గ్రంథాలయ చైర్మెన్ డాక్టర్ జడల అమరేందర్‌గౌడ్, రైతుబంధు సమితి జిల్లా అధ్యక్షులు కొలుపుల అమరేందర్ పాల్గొన్నారు.



న్యూఇయర్ జోష్

- చెడును వదిలి.. మంచిని స్వీకరించాలి
- అధికారుల బంగ్లాలో న్యూ ఇయర్ వేడుకలు
- రాత్రి 10 నుండి పోలీసులు డ్రంక్ అండ్ డ్రైవ్‌లు

నవతెలంగాణ-నల్లగొండ

ప్రపంచంలో వెలకట్టలేనిదంటూ ఏదైనా ఉందంటే అది ఒక్క సమయం మాత్రమే. కళ్ళు తెరిచి, మూసేలోపు రోజులు గడిచిపోతున్నాయి. ఆ కాలచక్రంలో 2022వ సంవత్సరం చేరిపోయింది. ఎన్నో తీపి, చేదు గుర్తులను మనకు వదిలి వెళ్లిపోయింది. లేత భానుడి కిరణంలా ఆనందోత్సాహాలతో నూతనోత్తేజం నింపేందుకు 2023వ సంవత్సరం మన ముంగిట నిలిచింది. పాత సంవత్సరానికి వీడ్కోలు చెబుతూ కొత్త సంవత్సరానికి స్వాగతం పలికారు. చిన్న పిల్లల నుంచి పెద్దల వరకు శనివారం అర్ధరాత్రి 12 గంటలకు



నూతన సంవత్సరాన్ని ఆహ్వానించారు.

2022వ సంవత్సరం..కాలగర్భంలో కలిసిపోయి కొత్త ఆశలను రేకెత్తిస్తూ 2023వ సంవత్సరం ఆరంభమైంది. ఈ నేపథ్యంలో శనివారం సాయంత్రం నుంచే నూతన సంవత్సర వేడుకల సందడి మొదలైంది. అర్ధరాత్రి దాటేవరకూ హంగామా కొనసాగింది. ముఖ్యంగా మందు, విందు పార్టీలు జరుపుకునే యువత వేడుకలు శృతి మించకుండా పోలీసులు పలు ఆంక్షలు విధించారు. మహిళలు, యువతులు నూతన సంవత్సరానికి స్వాగతం పలుకుతూ ఇంటిముందు ముగ్గులేయడంలో మునిగితేలారు. ఇందుకోసం మార్కెట్‌లో లభించే రంగుల అమ్మకాలు జోరుగా సాగుతున్నాయి. బేకరీ నిర్వాహకులు నోరూరించే కేక్‌లు తయారు చేసి అమ్మకానికి పెట్టారు. రూ.100నుంచి ఆపైన రకరకాల కేకులు విక్రయించారు. నూతన సంవత్సరం వేడుకలకు మద్యం దుకాణాలు, బార్లు పెద్దఎత్తున మద్యం స్టాక్ పెట్టుకున్నాయి. ఈ రెండు రోజుల్లో మాంసం అమ్మకాలు సైతం భారీగానే జరుగుతున్నాయి. చికె న్ సెంటర్లు, మటన్‌షాపులు, చేపల వ్యాపారులకు అందుకనుగుణంగా తమ ఏర్పాట్లు చేసుకున్నారు. మార్కెట్లో గ్రీటింగ్ కార్డులు కొనేవారు కరువయ్యారు. కార్డులకు కాలం చెల్లిన నేపథ్యంలో.. ఫేస్‌బుక్, వాట్సప్, ట్విట్టర్ వంటి సామాజిక మాధ్యమాలను ఎంచుకున్నారు. అర్ధరాత్రి నుంచే 'ఆన్‌లైన్'లో శుభాకాంక్షలు సందడి మొదలైంది.

చెడును వదిలి.. మంచిని స్వీకరించాలి



పల్లె, పట్నం తేడా లేకుండా న్యూ ఇయర్ వేడుకలకు కుర్రకారు రెడీ అయ్యారు. కొత్త సంవత్సరంలో నూతనోత్తేజం పొందాలన్న ఆలోచనలో కొందరున్నారు. చెడును వదిలి మంచిని స్వీకరించాలని కొందరు, మత్తుపానీయాలకు స్వస్తిపలకాలన్న ఆలోచనలో మరికొందరూ..ఇలా తమ సన్నిహితులతో ఒప్పందాలు కుదుర్చుకునేందుకు సిద్ధపడ్డారు. గత సంవత్సరంలో కరోనా లాక్‌డౌన్‌తో అతలాకుతలమైన ప్రజలకు ఈ ఏడాదిలోనైనా తమ జీవితంలో అంతా మంచే జరుగాలని, పట్టిందల్లా బంగారమై దశ తిరగాలనే ఆశతో దేవాలయాల్లో ప్రత్యేకపూజలు నిర్వహించారు. కొత్త సంవత్సరం సందర్భంగా బాణాసంచా, న్యూ ఇయర్ కేకులకు గిరాకీ పెరిగింది.

నల్లగొండ జిల్లా కేంద్రంలో..





నల్లగొండ జిల్లాకేంద్రంలోని వివిధ పార్టీ కార్యాలయాల్లో, అధికారుల బంగ్లాలు, ఇండ్లల్లో న్యూఇయర్ వేడుకలు అంబరాన్నంటాయి. యువకులు ద్విచక్ర వాహనాల మీద పట్టణంలో తిరుగుతూ హ్యాపీ హ్యాపీ న్యూ ఇయర్ అంటూ స్నేహితులను కలుసుకుని శుభాకాంక్షలు తెలిపి సరదాగా గడిపారు. కలెక్టర్ బంగ్లాలో కలెక్టర్ వినయ్ కృష్ణారెడ్డి కుటుంబ సభ్యులు, ఇతర రెవెన్యూ అధికారులు, ఎస్పీ బంగ్లాలో ఎస్పీ రెమా రాజేశ్వరి తన కుటుంబ సభ్యులు, పోలీసు అధికారులతో న్యూ ఇయర్ వేడుకలను ఘనంగా జరిపారు. కేకులను కట్‌చేసి స్వీట్లను పంచుకొని ఆట పాటతో గడిపారు. నల్లగొండ ఎమ్మెల్యే కంచర్లభూపాల్‌రెడ్డి క్యాంప్ కార్యాలయంతోపాటు వివిధ పార్టీలకు చెందిన రాజకీయ నాయకుల ఇండ్లల్లో తమ కార్యకర్తలతో న్యూ ఇయర్ సెలబ్రేషన్స్‌లో పాల్గొన్నారు. అదేవిధంగా పట్టణంలోని క్లాక్‌టవర్ సెంటర్‌లోగల స్వపోషణ తెలుగు బాప్టిస్టు చర్చిలో ఫాదర్ ఆధ్వర్యంలో కేక్ కట్‌చేసి క్యాండిల్స్ వెలిగించి న్యూఇయర్ వేడుకలు జరిపారు. భక్తులు ప్రత్యేక ప్రార్ధనలు చేశారు. అదేవిధంగా మిషన్ కాంపౌండ్‌లోని సెంటినరీ బాప్టిస్ట్ చర్చిలో కూడా వేడుకలు జరిగాయి. దేవరకొండ రోడ్‌లోని మరియరాణి కేథడ్రల్ చర్చిలో విచారణ ఫాదర్ ఆధ్వర్యంలో, వివిధ రంగులతో ముగ్గులు వేశారు. అపార్ట్‌మెంట్లు, కాలనీల్లో ప్రత్యేకంగా నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. మద్యం



దుకాణాలు, రెస్టారెంట్లు మధ్య రాత్రి వరకు అనుమతించటంతో అవన్నీ సందడిగా మారాయి. అమ్మకాలు ముమ్మరంగా సాగాయి. మందు ప్రియులకు, రెస్టారెంట్లు, బార్లు తెరిచి ఉండడంతో వారు తాగి తూగారు. అదే విధంగా మాంసం దుకాణాల్లో మాంసాన్ని ముమ్మరంగా కొనుగోలుచేశారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు అన్ని ప్రాంతాల్లో ముమ్మరంగా గస్తీ తిరుగుతూ డ్రంక్ అండ్ డ్రైవ్ కార్యక్రమాన్ని చేపట్టారు. పట్టణమంతా విద్యుత్ కాంతులతో విరాజిల్లుతూ కొత్త సంవత్సరానికి శోభనిచ్చే విధంగా స్వాగతం పలికింది. న్యూఇయర్ సందర్భంగా ఆదివారం పట్టణంలోని పలు దేవాలయాలు భక్తులతో సందడి నెలకొంది.

రేపు సీపీఐ(ఎం) జనరల్ బాడీ సమావేశం

నవతెలంగాణ-ఆలేరుటౌన్

ఈనెల 3న మండలకేంద్రంలోని ఏసీరెడ్డిభవనంలో సీపీఐ(ఎం) పట్టణ జనరల్ బాడీ సమావేశం నిర్వహించనున్నట్లు ఆ పార్టీ పట్టణ కార్యదర్శి ఎంఏ ఇక్బాల్ ఆదివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు..సమావేశానికి ముఖ్యఅతిథులుగా జిల్లా కార్యదర్శి ఎండి జహంగీర్, గైడర్ మాటూరి బాలరాజు హాజరుకానున్నట్లు తెలిపారు. పార్టీ సభ్యులు అధిక సంఖ్యలో హాజరుకావాలని విజ్ఞప్తి చేశారు.

రేవ్ పార్టీ భగ్నం

నవతెలంగాణ-బొమ్మలరామారం



న్యూ ఇయర్ సందర్భంగా అనుమతులు లేకుండా వేడుకలు చేసుకుంటున్న వారిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.వివరాల్లోకి వెళ్లితే యాదాద్రి భువనగిరి జిల్లా బొమ్మలరామారం మండలం తిరుమలగిరి గ్రామ శివారులో గల అడ్వెంచర్ కోవ్ పార్క్‌లో నూతన సంవత్సరం సందర్భంగా నాగర్ కర్నూల్, నారాయణపేట జిల్లా, హైదరాబాద్‌కు చెందిన సుమారు 75 కుటుంబాలు పార్టీ నిర్వహించాయి. అనుమతులు లేకుండా డీజే సౌండ్స్ పెట్టి ఈవెంట్ నిర్వహిస్తున్నారనే సమాచారం అందుకున్న ఎస్ఓటీ పోలీసులు బొమ్మలరామారం పోలీసులతో కలిసి ఈవెంట్ నిర్వహిస్తున్నవారిని అదుపులోకి తీసుకున్నారు.ఆన్‌లైన్ నుంచి సుమారు 400 మంది ఎంట్రీ పాసులు తీసుకున్నట్లు తెలుస్తోంది.ఈ సందర్భంగా డీజే బాక్సులు, ఆటో సీజ్ చేశామని, పట్టుబడిన వ్యక్తులపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ వెంకన్న తెలిపారు.

ప్రత్యేక పూజలు

నవతెలంగాణ-భువనగిరి

శ్రీ హరి హరపుత్ర అయ్యప్ప స్వామి దేవాలయంలో ఆదివారం 2023 నూతన సంవత్సరం పురస్కరించుకొని శ్రీ హరి హరపుత్ర అయ్యప్ప స్వామి వారికి అఖండ నెయ్యి అభిషేకం చేశారు.స్వామి వారికి మహా పడిపూజ నిర్వహించారు.దాతలు మందాడి జితేందర్‌రెడ్డి, పాలకుర్తి వేణుమాధవ్, గడ్డం బల్రెడ్డి, తాటి పెల్లి రవీందర్ దాతలు, ఆలయ చైర్మెన్ బెలిదే వెంకటేష్, అధ్యక్షుడు నూనె వెంకటేశ్వర్లు, గాదె శ్రీనివాస్ పాల్గొన్నారు.

గడ్డి దానం: వాసవి క్లబ్ యాదాద్రి భువనగిరి ఆధ్వర్యంలో భువనగిరి గోశాల గోవులకు గోగ్రాసం ట్రాక్టర్ గడ్డిని అందించడం జరిగింది.గోవులకు సేవ చేసుకోవడం ఎంతో పుణ్యమని మంచి కార్యక్రమమని జోన్ చైర్మెన్ మంచాల ప్రభాకర్ తెలియజేశారు.ఈ కార్యక్రమంలో అధ్యక్షులు తాటిపల్లి రవీందర్,కార్యదర్శి సుగ్గుల చంద్రశేఖర్ కోశాధికారి మిత్తిటి భాస్కర్, దేవాలయ అధ్యక్షులు నూనె వెంకటేశ్వర్లు, కమిటీ సభ్యులు పద్మాల ప్రభాకర్ పాల్గొన్నారు.

బొప్పిడి యాదగిరికి పరామర్శ

నవతెలంగాణ-ఆలేరుటౌన్



మండలకేంద్రంలో వారం రోజుల కింద రోడ్డు ప్రమాదంలో గాయపడ్డ (సీపీఐ(ఎం) నాయకులు బొప్పిడి యాదగిరి ఆసుపత్రి నుండి డిశ్చార్జ్ అయి ఇంటికి వచ్చిన సందర్భంగా వేయడం మండల,పట్టణ కమిటీల ఆధ్వర్యంలో ఇంటి వద్ద పరామర్శించారు.ఈ కార్యక్రమంలో పట్టణ, మండల కార్యదర్శులు ఎంఏ ఇక్బాల్, దూపాటి వెంకటేశ్, మొరిగాడి రమేశ్, గనగాని మల్లేష్, నల్లమాస తులసయ్య, కాసుల నరేష్, గజ్జల నర్సింహులు తదితరులు పాల్గొన్నారు.

అమరవీరుల ఆశయ సాధన కోసం కృషి చేయాలి

నవతెలంగాణ-నూతనకల్

సీపీఐ(ఎం) పోరాట యోధుడు శత్రువు దాడులను సైతం ఎదుర్కొని పార్టీ బలోపేతం కోసం నిరంతరం కృషి చేసిన అమరవీరుడు పెద్దింటి కొండల్‌రెడ్డి, ఉప్పలయ్యల ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని ఆ పార్టీ మండల కార్యదర్శి కందాల శంకర్ రెడ్డి అన్నారు. ఆదివారం మండల పరిధిలోని చిల్పకుంటలో గత తొమ్మిదేండ్ల క్రితం ఒకే రోజు అమరులైన పెద్దింటి కొండల్ రెడ్డి తొట్ల ఉప్పలయ్యల వర్ధంతి సందర్భంగా వారి స్తూపాల వద్దకు వెళ్లి వాళ్ల చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. అమరవీరుల పోరాట చరిత్రను స్ఫూర్తిగా తీసుకొని ప్రతి ఒక్కరు పనిచేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) నాయకులు బొజ్జ శీను, సామ వెంకట్ రెడ్డి, సామ సురేందర్‌రెడ్డి, కూసు సైదులు, సోమయ్య, తొట్ల లింగయ్య, బాలగాని సోమయ్య, గజ్జల శ్రీనివాస్‌రెడ్డి, ముండ్ల సంజీవ, జటంగి లింగయ్య, ఉప్పుల రమేష్, కూసు బాలకృష్ణ, దాసరి రవి, బత్తుల తిరుమలేశు, గజ్జల్ల కృష్ణారెడ్డి, సాయిరెడ్డి జైపాల్‌రెడ్డి, అమరవీరుల కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.






విద్యారంగ సమస్యలు పరిష్కరించండి

నవతెలంగాణ-సూర్యాపేట

ప్రభుత్వ పాఠశాలల్లో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు సీహెచ్.రాములు అన్నారు. ఆదివారం స్థానిక టీఎస్‌యూటీఎఫ్ జిల్లా కార్యాలయంలో జరిగిన జిల్లాకమిటి సమావేశంలో ఆయన మాట్లాడారు. పాఠశాలల్లో స్కావెంజర్లను నియమించి పాఠశాలల పరిశుభ్రతను కాపాడాలన్నారు. మన ఊరు, మన బడి కార్యక్రమం వేగవంతం చేయాలని పేర్కొన్నారు. ఎఫ్ఎల్ఎన్ కార్యక్రమంలో ఉపాధ్యాయులపై, విద్యార్థుల పై ఒత్తిడి తగ్గించాలని, ఉన్నత పాఠ శాలల్లో ఆదివారం వారాంతపు పరీక్షలు ఉపాధ్యాయులకు, విద్యార్థులకు ఒత్తిడి అవుతుందని తెలిపారు. బాలికలకు రవాణా సౌకర్యం ఇబ్బందిగా మారుతుందన్నారు. విద్యార్థులకు ఉదయం అల్పాహారం, సాయంత్రం స్నాక్స్ ప్రభుత్వమే ఇవ్వాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు ఎస్.సోమయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్.అనిల్ కుమార్, జిల్లా కోశాధికారి జీ. వెంకటయ్య, రాష్ట్ర కమిటీ సభ్యులు ఎస్కే.సయ్యద్, జిల్లా కార్యదర్శులు సీహెచ్.వీరారెడ్డి, పాపిరెడ్డి, ఆర్.దామోదర్, కమల, ఎస్.సోమయ్య, ఎస్.సాంబయ్య, వీఓటీటీ కన్వీనర్ డీ.లాలూ, సోషల్ మీడియా కన్వీనర్ వీ.శ్రీనివాసచారీ, ఆర్.శ్రీను, పీ.కరుణాకర్ రెడ్డి, ఏలే శీనయ్య, బండ్ల రమేష్, డి.బాలాజీ, ఆర్.యాదయ్య, చల్లగుండ్ల సోమయ్య బీ.ఆనంద్, ఎస్.సైదా, చార్యులు, విక్రంరెడ్డి, జీ. స్రవంతి, వై.కృష్ణయ్య, ఏ.వెంకటేశ్వర్లు, ఉదయ భాస్కర్, బీ.శ్రీను, రాంజీ, బొజ్జ నాగయ్య పాల్గొన్నారు.

వ్యకాస రాష్ట్ర కమిటీ సభ్యునిగా నగేష్

నవతెలంగాణ-నేరేడుచర్ల



డిసెంబర్ 29 30 31 తేదీల్లో ఖమ్మం పట్టణంలో జరిగిన తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర మూడో మహాసభలలో ఆ సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులుగా నేరేడుచర్ల పట్టణానికి చెందిన కొదమగుండ్ల నగేష్ ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...రాష్ట్రంలో వ్యవసాయ రంగంలో పనిచేస్తున్న కూలీల సమస్యలపై కూలిపోరాటాలు, భూమి పోరాటాలు, దళితులకు గిరిజనులకు మూడెకరాల భూమి, పేదలందరికీ డబుల్ బెడ్ రూమ్ ఇండ్లపై సంఘం ఆధ్వర్యంలో అనేక ఆందోళన పోరాటాలు నిర్వహించనున్నామన్నారు. రానున్న కాలంలో వ్యవసాయ కార్మికులకు సమగ్ర చట్టంపై కార్మికుల పెన్షన్ల అమలు కోసం పోరాటాల నిర్వహిస్తామన్నారు.

చిన్నారిని ఆశీర్వదించిన జెడ్పీ వైస్ చైర్మెన్

నవతెలంగాణ-నాగారం

మండలపరిధిలోని మామిడిపల్లి గ్రామానికి చెందిన తెలంగాణ గౌడ విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షులు మొల్కపూరి శ్రీకాంత్ గౌడ్-శ్రీలత దంపతుల కుమారుడు మొల్కపూరి అమరేందర్‌గౌడ్ జన్మదిన సందర్భంగా ఆదివారం జెడ్పీ వైస్ చైర్మెన్ గోపగాని వెంకటనారాయణగౌడ్ హాజరై ఆశీర్వదించారు.ఈ కార్యక్రమంలో జిల్లా యువజన విభాగం అధ్యక్షులు మరిపెద్ది శ్రీనివాస్‌గౌడ్, కూరం వెంకన్న, కడియం పరమేశ్వర్, కందుకూరి సోమన్న, బుక్కరాజు తిరుపతి, అనంతుల శ్రీనివాస్ గౌడ్ ,తిరుమలగిరి వార్డ్ కౌన్సిలర్ గిలకత్తుల సరస్వతి, పొదిలిరమేష్, సుధాకర్ తుంగతుర్తి నియోజకవర్గ యూత్ అధ్యక్షులు వేల్పులరమేష్, ఆకులయుగంధర్, చిప్పలపల్లి ఉపేందర్ పాల్గొన్నారు.

ఎమ్మెల్యే సారథ్యంలో కొలనుపాక అభివృద్ధి

నవతెలంగాణ-ఆలేరురూరల్



ఆలేరు శాసనసభ్యురాలు,ప్రభుత్వవిప్ గొంగిడి సునీత మహేందర్‌రెడ్డి సారథ్యంలో ఆలేరు మండలం పలు గ్రామాలు అభివృద్ధి జరిగాయని బీఆర్ఎస్ యువజన మండల నాయకులు సొంటెం ప్రవీణ్ అన్నారు.ఆదివారం మండలంలోని కొలనుపాక గ్రామంలో ఆయన విలేకర్లతో మాట్లాడారు.8 ఏండ్లుగా ఆలేరు శాసన సభ్యురాలుగా ఉండి కొలనుపాక గ్రామంపై దృష్టి పెట్టి కోట్లాది రూపాయలు అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు అమలు చేశారన్నారు.ఎన్నో అభివృద్ధి పనులు చేయించిన ఘనత ఎమ్మెల్యేకే దక్కిందన్నారు.కొలనుపాక గ్రామ ప్రజలు ఆలేరు ప్రాంతానికి వెళ్లాలంటే వాగులు వస్తున్నాయని చెప్పిన వెంటనే బ్రిడ్జి నిర్మాణం కోసం నిధులు మంజూరు చేసి పనులు ప్రారంభించడం కొలనుపాక ప్రజలు చేసుకున్న పుణ్యమన్నారు.కొలనుపాక గ్రామాన్ని ఒక పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దడానికి వారు ఎంతో కృషి చేస్తున్నారన్నారు.ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు ప్రవీణ్,నరేష్, కర్నాకర్, ఉపేందర్, సుమన్, బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

శ్రీ మత్స్యగిరి ఆలయానికి పోటెత్తిన భక్తులు

నవతెలంగాణ-వలిగొండరూరల్

మండలంలోని వెంకటాపురంలో గల శ్రీ మత్స్యగిరి లక్ష్మీనర్సింహస్వామి దేవాలయానికి నూతన సంవత్సరం మొదటిరోజు కావడంతో పాటు ఆదివారం సెలవు దినం రావడంతో భక్తులు స్వామివారిని దర్శించుకోవడానికి అధిక సంఖ్యలో వస్తున్నారు.భక్తుల రద్దీ పెరగడంతో దర్శనానికి చాలసమయం పడుతుందని,భక్తుల రద్దీ పెరుగుతుందని ముందుగా ఆలయ అధికారులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు.భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా వసతులు ముమ్మరం చేశారు.మండలంలోని వివిధ గ్రామాలలో గల దేవాలయాలలో భక్తులు అధికసంఖ్యలో పాల్గొని దైవదర్శనాలు చేసుకొని మొక్కులు తీర్చుకున్నారు.

ఆగ్రోస్ సేవాకేంద్రం నూతన క్యాలెండర్,డైరీ ఆవిష్కరణ

నవతెలంగాణ-అడ్డగుడూర్

చౌళ్ళరామారం ఆగ్రోస్ సేవ కేంద్రం ప్రొ" ననుబోతు మల్లేష్ ఆదివారం తుంగతుర్తి అభివృద్ధి ప్రదాత గాదరి కిశోర్‌కుమార్‌ను నల్గొండలోని వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.ఆగ్రోస్ 2023 నూతన క్యాలెండర్, డైరీని ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండలఅధ్యక్షులు కొమ్మిడి ప్రభాకర్‌రెడ్డి, ఎంపీపీ దర్శనాల అంజయ్య, పీఏసీఎస్ చైర్మెన్ పొన్నాల వెంకటేశ్వర్లు, మార్కెట్ మాజీ చైర్మెన్ చిప్పలపల్లి మహేం దర్‌నాథ్,సహకార బ్యాంకు డైరెక్టర్ పోగులనర్సిరెడ్డి, మాజీ డైరెక్టర్ పూలపల్లి జనార్ధన్‌రెడ్డి, ఐదో వార్డు సభ్యులు మందుల కిరణ్, ఆగ్రోస్ నిర్వాహకులు ననుబోతు మల్లేష్ యుజన నాయకులు తోట నవీన్ తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌లో చేరికలు

నవతెలంగాణ-కోదాడరూరల్

బీఆర్ఎస్ పై పూర్తి భరోసాతో పలు పార్టీల నుండి నాయకులు కార్యకర్తలు ఆ పార్టీలో చేరుతున్నారని శాసనసభ్యులు బొల్లం మల్లయ్యయాదవ్ అన్నారు. ఆదివారం పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మునగాల మండలం విజయ రాఘవపురం గ్రామానికి చెందిన కాంగ్రెస్ సీనియర్ నాయకులు సోమపంగు లక్ష్మయ్య, కొత్తపల్లి మన్సూర్, మాజీ వార్డ్ మెంబర్ కొత్తపల్లి ఎల్లమ్మ, బీఎస్పీ గ్రామ కన్వీనర్ కొత్తపల్లి వెంకటేశ్వర్లు, 20 కుటుంబాలు బీఆర్ఎస్ పార్టీలో ఎమ్మెల్యే సమక్షంలో చేరారు. ఎమ్మెల్యే మల్లయ్య యాదవ్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారు సోమపంగు నరేష్, కుసుమ కుమారి, హరికృష్ణ, సాయికుమార్, చెరుకుపల్లి అశోక్, కత్తి శీను, రాజీవ్, కళ్యాణం సైదులు, కాశయ్య, రవి, సాంబ, శివ కృష్ణ, లింగయ్య, వీరితోపాటు 20 కుటుంబాలు బీఆర్ఎస్‌లో చేరారు. అనంతరం బీఆర్ఎస్ నాయకులు నూతన సంవత్సరానికి పురస్కరించుకొని ఎమ్మెల్యేకి శుభాకాంక్షలు తెలిపి, ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో రైతు సమన్వయ సమితి అధ్యక్షులు సుంకర అజయ్ కుమార్, మునగాల మండల అధ్యక్షులు తోగరు రమేష్, మండల ఉపాధ్యక్షులు సోమపంగు సైదులు, ఉప సర్పంచ్ లింగారావు, వార్డ్ మెంబర్ అనూష, గ్రామ శాఖ అధ్యక్షులు కోటయ్య బీఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



అనుదినం జనపక్షం
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నల్లగొండ



సోమవారం 02 జనవరి 2023

నిరుపేద మహిళకు ఆర్థికసాయం

నవతెలంగాణ-నకిరేకల్



నకిరేకల్ పట్టణంలోని మార్కెట్ రోడ్డు వడ్డెర కాలనీలో నివాసం ఉంటున్న నిరుపేద మహిళ లింగమ్మకు లిటిల్ సోల్జర్ ఫౌండేషన్ ప్రతినిధులు చేయూతనందించారు. లింగమ్మ గత ఎనిమిది నెలలుగా గుండె, ఊపిరితిత్తుల సంబంధిత సమస్యలతో బాధపడుతున్న విషయం తెలుసుకున్న లిటిల్ సోల్జర్ ఫౌండేషన్ ఆదివారం రూ. 8 వేలు, 25 కేజీల బియ్యం, నెలకు సరిపడు నిత్యవసరాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో బ్రహ్మదేవర నరేష్, కృష్ణప్రసాద్, విజయ్ ఉన్నారు. లింగమ్మ లిటిల్ సోల్జర్స్ ఫౌండేషన్ కు ధన్యవాదాలు తెలిపారు.

ఎమ్మెల్యేకు శుభాకాంక్షలు తెలిపిన రాష్ట్ర నాయకులు

నవతెలంగాణ-చింతపల్లి



నూతన సంవత్సరం సందర్భంగా ఆదివారం దేవరకొండ ఎమ్మెల్యే రమావత్ రవీంద్ర కుమార్‌ను బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపి శాలువాతో సన్మానించి కేక్ కట్ చేసి స్వీట్లు పంచారు. కలిసిన వారిలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కంకణాల వెంకట్ రెడ్డి, చింతపల్లి మండల సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షులు గున్‌రెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, రైతు బంధు అధ్యక్షులు ఉజ్జిని విద్య సాగర్‌రావు, బీసీ సెల్ అధ్యక్షులు అండేకార్ అశోక్, ముద్దం కృష్ణయ్య, దేంది వెంకటరెడ్డి, చాట మల్లేష్ తదితరులు ఉన్నారు.



కర్నాటకలో కల్లు నిషేధం ఎత్తివేయాలి

నవతెలంగాణ-మర్రిగూడ

కర్నాటకలో రాష్ట్ర ప్రభుత్వం విధించిన కళ్ళు నిషేధాన్ని ఎత్తివేయాలని నల్లగొండ జిల్లా గీతా పనివారాల సంఘం సహాయ కార్యదర్శి ఎరుకల నిరంజన్‌గౌడ్ డిమాండ్ చేశారు. కల్లు నిషేధంతో 70 లక్షల మంది గౌడ కులస్తుల ఉపాధి ప్రశ్నార్థకంగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. కళ్ళు నిషేధించడం ఒక రకంగా గౌడ కులస్తులను అవమానపరిచినట్టేనన్నారు. కర్నాటకలో కల్లుపై నిషేధం ఎత్తివేసి తక్షణమే కల్లును పునరుద్ధరణ చేయాలని లేనిపక్షంలో పెద్ద ఎత్తున ఉద్యమాల చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో గీతా పనివారాల సంఘం మర్రిగూడ మండల కార్యదర్శి అయితేగోని జంగయ్యగౌడ్, మిద్దె జంగయ్యగౌడ్ పాల్గొన్నారు.



రేవంత్‌రెడ్డిని కలిసిన కొండేటి మల్లయ్య

నవతెలంగాణ-నకిరేకల్

నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని ఆదివారం టీపీసీసీ అధ్యక్షులు రేవంత్‌రెడ్డిని టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొండేటి మల్లయ్య హైదరాబాదులో కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. అదేవిధంగా మాజీ మంత్రి కుందూరు జానారెడ్డిని కలిసి శుభాకాంక్షలు తెలిపారు. నకిరేకల్ పట్టణంలోని గుడిపాటి ఫంక్షన్ హాల్‌లో క్రైస్తవ సోదరుల ఆధ్వర్యంలో జరిగిన నూతన వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరై కేక్ కట్ చేసి మాట్లాడి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ అధికార ప్రతినిధి సుంకరబోయిన నరసింహయాదవ్, నకిరేకల్ మండల నాయకులు లింగాల వెంకన్న, యూత్ కాంగ్రెస్ నాయకులు బొంబాయి శీను పాల్గొన్నారు.

శ్రీశైలం కుమ్మర అన్నదాన సత్రం కమిటీలో నార్కట్‌పల్లివాసులకు చోటు

నవతెలంగాణ-నార్కట్‌పల్లి





శ్రీశైలం కుమ్మర అన్నదాన సత్రంలో నూతన కమిటీలో మండల వాసులకు ముగ్గురికి చోటు దక్కింది. సంయుక్త కార్యదర్శిగా బండారు సత్యనారాయణ (నార్కటపల్లి), కార్యనిర్వాహక కార్యదర్శిగా నిమ్మనగోటి వెంకన్న(శాపల్లి), కార్యవర్గం దొడ్డి రాజు (అమ్మనబోలు) ఎన్నికైనారు. ఈ సందర్భంగా వారు ఆదివారం విలేఖర్లతో మాట్లాడుతూ తమ ఎన్నికకు సహకరించిన తెలంగాణ రాష్ట్ర కుమ్మర సంఘం రాష్ట్ర అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులకు, రాష్ట్రకాళదర్శి సత్రం ఉపకోశాధికారి రాధారపు బిక్షపతికి కృతజ్ఞతలు తెలిపారు. శ్రీశైలంలోనినిత్య అన్నదాన సత్రం అభివృద్ధికి తన వంతు కృషి చేస్తామని తెలిపారు.



ప్రతి గ్రామానికి చేపల మార్కెట్ ఏర్పాటు చేయండి

నవతెలంగాణ-చింతపల్లి

ప్రతి గ్రామానికి ఒక చాపల మార్కెట్‌ని ఏర్పాటు చేసి ప్రభుత్వమే మత్స్యకారులకు ఉపాధి కల్పించాలని మత్స్యకారుల సంఘం జిల్లా నాయకులు చేపూరి వెంకటేష్ అన్నారు. సోమవారం చింతపల్లి మండలంలోని కురుమేడు గ్రామంలో మత్స్యకారుల సంఘంను ఏర్పాటు చేసుకున్నారు. ఈ సంఘం కమిటీని ఏకగ్రీవంగా తీర్మానం చేసి కమిటీని ఎన్నుకున్నారు. ఈ కమిటీలో మత్స్యకారుల సొసైటీ గ్రామ అధ్యక్షుడిగా చేపూరి వెంకటేష్, ఉపాధ్యక్షుడిగా పోలమోని యాదయ్య, కార్యదర్శిగా పోలేమోని శేఖర్‌లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సొసైటీ డైరెక్టర్లుగా పోలేమోని అయోధ్య, తవిటి శ్రీను, సిరమోని భాస్కర్, నూకం యాదమ్మ, నారమోని శ్రీను, వాకిటి రవి ఎన్నుకోవడం జరిగింది.

నూతన సంవత్సర వేడుకలు

నవతెలంగాణ-నల్లగొండ

సీఐటీయూ కార్యాలయంలో కార్పెంటర్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో



ఆదివారం కేక్ కట్ చేసి నూతన సంవత్సర వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా అధ్యక్షులు చినపాక లక్ష్మీనారాయణ మాట్లాడుతూ గత ఏడాదిలో జరిగిన పోరాటాలను గుర్తు చేసుకుని భవిష్యత్తు పోరాటాలకు నాంది పలుకుతూ జరుగుతున్న పరిణామాలను పరిశీలించుకోవాలన్నారు. 2023లో ఉద్యోగ కార్మికుల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వాలు చొరవ చూపించాలని, లేనిపక్షంలో పోరాటాలకు కార్మికవర్గం సన్నద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఏప్రిల్ 5న చలో ఢిల్లీ పార్లమెంటు ముందు ధర్నాకు ఉద్యోగ కార్మిక వర్గం సన్నద్ధం కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు ఎండీ.సలీం, జిల్లా సహాయ కార్యదర్శి దండంపల్లి సత్తయ్య, భవన నిర్మాణ కార్మిక సంఘం పట్టణ అధ్యక్షులు సలివొజు సైదాచారి, కార్పెంటర్ వర్కర్స్ యూనియన్ పట్టణ కార్యదర్శి దాసోజు ప్రభుచారి, శంషోద్దీన్, ఆంజనేయులు సైదాచారి, జగదీష్ తదితరులు పాల్గొన్నారు.

నాగార్జునసాగర్ : నాగార్జునసాగర్ నందికొండ మున్సిపాలిటీ పైలాన్ కాలనీలోని దొడ్డి కొమరయ్య భవననిర్మాణ కార్మిక సంఘం ఆధ్వర్యంలో నూతన సంవత్సర వేడుకలు ఘనంగా నిర్వహించుకున్నారు. అనంతరం భవన నిర్మాణ కార్మిక సంఘం సాగర్ అధ్యక్షులు గుజ్జుల కొండలు కేక్ కట్ చేసి నూతన సంవత్సర శు



భాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో భవననిర్మాణ కార్మిక సంఘం సాగర్ పట్టణ ప్రధాన కార్యదర్శి గడ్డమీద రవి, ఉపాధ్యక్షుడు దాసరి హనుమంతు, కోశాధికారి గుజ్జుల వెంకటేశ్వర్లు, సీనియర్ నాయకులు బీ.వెంకటేశ్వర్లు, బీ.గోవిందు, బీ.రోశయ్య కే.రాములు, డీ.కృష్ణ, ఎం.వెంకటి, టీ.చంద్రశేఖర్, కృష్ణ, వెంకట్ నారాయణ, పాపయ్య తదితరులు పాల్గొన్నారు.

మిర్యాలగూడ రూరల్ : మండలంలోని అవంతిపురం ప్రభుత్వ బధిరుల ఆశ్రమ పాఠశాలలోని విద్యార్థుల మధ్య మిర్యాలగూడ జిల్లా సాధన సమితి నాయకులు



ఆదివారం నూతన సంవత్సర వేడుకలను జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఏఐఎంఐఎం జిల్లా కార్యదర్శి సయ్యద్ ఫరూక్, బీసీ సంక్షేమ సంఘం పట్టణ అధ్యక్షుడు బంటు వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో కేకను కట్ చేసి విద్యార్థులకు పంచారు. అనంతరం వారు మాట్లాడుతూ జిల్లా మిర్యాలగూడను జిల్లాగా వెంటనే ప్రకటించాలని వారు ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో కే.సీతారామరావు, ఎం.నంద, బద్దు , విద్యార్థులు సురేష్, నందు, ఉదయకిరణ్, సత్రు, దినేష్, వంశీ తదితరులు పాల్గొన్నారు.

సావిత్రి భాయ్ పూలే జయంతిని సెలవు దినంగా ప్రకటించాలి

బీసీ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షుడు రాపోలు పరమేష్

నవతెలంగాణ-మిర్యాలగూడ



దేశంలో మొదటి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రి భాయ్ పూలే జయంతి జనవరి 3ని సెలవు దినంగా ప్రకటించాలని బీసీ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షుడు రాపోలు పరమేష్ డిమాండ్ చేశారు. ఆదివారం మిర్యాలగూడలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఆధునిక భారత చరిత్రలో ధ్రువతార సావిత్రీబాయి పూలే జయంతి సందర్భంగా అనేక కార్యక్రమాలు రాష్ట్ర వ్యాప్తంగా బీసీ సంఘాల ఆధ్వర్యంలో నిర్వహించడం జరుగుతుందన్నారు. 3 న హైదరాబాద్ రవీంద్ర భారతిలో సావిత్రి భాయ్ పూలే జయంతి సందర్భంగా వివిధ రంగాల్లో నిబద్ధత అంకితభావం కనపరిచిన మహిళలకు సన్మాన కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని అన్నారు.జిల్లా వ్యాప్తంగా వాడ వాడన పూలే జయంతిని నిర్వహించాలని అన్నారు. ఆమె జయంతిని జాతీయ మహిళ ఉపాధ్యాయ దినోత్సవంగా ప్రకటించడమే నిజమైన నివాళి అన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ ఉద్యోగుల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు కోలా సైదులు, పసుల కాశీయాదవ్ నారాయణ స్వామి, వడ్డేపల్లి వెంకటేష్, అనిల్, అమృతం రవీందర్, నాగరాజు, తోట యోగేందర్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

యూటీఎఫ్ క్యాలెండర్ ఆవిష్కరణ



నవతెలంగాణ-హాలియా

జెడ్పీహెచ్ఎస్ హాలియా పాఠశాలలో టీఎస్ యూటీఎఫ్ అనుముల మండల క్యాలెండర్‌ను ఆదివారం ఆ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పెరుమాళ్ళ వెంకటేశం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయుల బదిలీలు, ప్రమోషన్ల షెడ్యూల్ ప్రకటించి పెండింగ్‌లో ఉన్న మూడు డీఏలను వెంటనే విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు గుండా కృష్ణమూర్తి, దాస వెంకన్న, జిల్లా కార్యదర్శి రాజు, జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ ఎరనాగుల సైదులు, టీఎస్ యూటీఎఫ్ అనుముల మండల అధ్యక్షులు మన్నెం వెంకటేశ్వర్లు, ప్రధాన కార్యదర్శి చింతపల్లి రవీందర్, ఉపాధ్యక్షులు చెన్ను వెంకటరెడ్డి, మచ్చా సునీత, కోశాధికారి ప్రతాప్, సీనియర్ యూటీఎఫ్ నాయకులు కొడుమూరి వెంకట్రాంరెడ్డి, వీరా సింగ్, రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత కట్టెబోయిన సైదయ్య, రామకృష్ణారెడ్డి, మద్దెల ప్రసాద్, ప్రశాంత్ కుమార్, యాదయ్య, నాగయ్య సురేష్, మన్నెం సౌజన్య, అంజయ్య, షర్ఫుద్దీన్, ఫిరోజ్ మాలి పద్మావతి, జ్యోతిలక్ష్మి రాజా, భాస్కర్, గిరిజ, కల్పలత, శకుంతల, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

నూతన సంవత్సరంలో అందరికీ శుభం కలగాలి



నవతెలంగాణ-నకిరేకల్

నకిరేకల్ నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి మరింత పురోభివృద్ధి సాధించి ఆదర్శంగా నిలుపుతామని ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య అన్నారు. నకిరేకల్ నియోజకవర్గ ప్రజలకు ఎమ్మెల్యే నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసారు. ఆదివారం స్థానిక క్యాంపు కార్యాలయంలో నూతన సంవత్సరం సందర్భంగా అధికారులు, ప్రజా ప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్యకి బొకెలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. నకిరేకల్ రామలింగేశ్వరస్వామి దేవాలయంలో పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2023 నూతన సంవత్సరంలో ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఆనందంగా జీవించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ మాద ధనలక్ష్మి నగేష్‌గౌడ్, మున్సిపల్ చైర్మెన్ రాచకొండ శ్రీనివాస్‌గౌడ్‌తో పాటు ప్రజా ప్రతినిధులు, అధికారులు, నాయకులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే వేముల వీరేశం ఆధ్వర్యంలో...

నూతన సంవత్సరంలో ప్రజలందరికీ ఆయురారోగ్యాలు సుఖశాంతులు లభించాలని మాజీ ఎమ్మెల్యే వేముల వీరేశం ఆకాంక్షించారు. ఆదివారం నూతన సంవత్సరం సందర్భంగా పన్నాలగూడెం క్యాంపు కార్యాలయంలో నియోజకవర్గ నాయకులు, కార్యకర్తలు, అభిమానుల మధ్య కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొత్త ఏడాదిలో సరికొత్త ఆలోచనలు, ఆశయాలు, లక్ష్యాలతో ముందుకు సాగాలని, ప్రజలందరికీ మంచి జరగాలని ఆకాంక్షించారు. విద్యార్థులు, యువత నూతన లక్ష్యాలు ఏర్పాటు చేసుకొని, వాటిని చేరుకునేలా ఒక ప్రణాళికతో ముందుకు సాగాలని కోరారు. ప్రభుత్వ ప్రయివేటు రంగాల్లో వస్తున్న ఉద్యోగ అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

మద్యం మత్తులో యువకుల హల్‌చల్

నవతెలంగాణ-నాగార్జునసాగర్



మద్యం మత్తులో యువకులు రెచ్చిపోయారు. ఆదివారం తెల్లవారు జామున బీభత్సం సృష్టించారు. ఒకరిపై ఒకరు దాడులు చేసుకున్నారు. ఈ ఘటన నందికొండ మున్సిపాలిటీలోని హిల్ కాలనిలో జరిగింది. మద్యం మత్తులో యువకులు వీరంగం సృష్టించారు. రెండు వర్గాల మధ్య జరిగిన ఘర్షణ రణరంగాన్ని తలపించింది. ఒకరిపై ఒకరు విచక్షణారహితంగా దాడులు చేసుకున్నారు. పోలీసులు, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం నాగార్జునసాగర్ హిల్ కాలనీ ఆర్టీసీ బస్టాండ్ సమీపంలో గల ప్రాజెక్టు హౌస్‌లో హిల్ కాలానికి చెందిన కొందరు యువకులు రాజా, కత్తి విష్ణు, అఖిల్, రాహుల్, నాగార్జున, మీరావలి, కార్తిక్, శ్రీకాంత్ అనే యువకులు న్యూ ఇయర్ సెలబ్రేషన్ కోసం రూమ్ బుక్ చేసుకొని ఫుల్లుగా మద్యం సేవించి శనివారం అర్ధరాత్రి ప్రాంతంలో యువకులు తాగిన మైకంలో మాటకు మాట పెరిగి రెండు వర్గాలుగా చీలిపోయి విచక్షణ రహితంగా బీరు సీసాలతో కొట్టుకున్నారు. ఈ ఘర్షణలో ఒక వర్గానికి చెందిన మీరావలి, కార్తిక్, శ్రీకాంత్ అనే యువకులకు తీవ్ర గాయాలయ్యాయి. దెబ్బలు తిన్న ముగ్గురు ప్రభుత్వ కమలా నెహ్రూ దవాఖానలో చికిత్స పొందుతున్నారు. విషయం తెలుసుకున్న పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

మంత్రికి పలువురి శుభాకాంక్షలు



నవతెలంగాణ-మిర్యాలగూడ

నూతన సంవత్సరం పురస్కరించుకొని ఆదివారం రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డిని ఆగ్రో ఇండస్ట్రీస్ చైర్మెన్ తిప్పన విజయ సింహరెడ్డి, నల్లగొండ జిల్లా రైతుబంధు సమితి అధ్యక్షులు చింతరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, మిర్యాలగూడ రైస్ మిల్లర్స్ అసోసియేషన్ ప్రతినిధులు సూర్యాపేట క్యాంపు కార్యాలయంలో కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మిల్లర్స్ అసోసియేషన్ ప్రతినిధులు కర్నాటి రమేష్, ధనమల్లయ్య, గౌరు శ్రీనివాస్, దయాకర్, వెంకటరమణ చౌదరి, తోపాటు బీఆర్ఎస్ నాయకులు మదార్ బాబా, మండల రైతు బంధు అధ్యక్షులు గడగోజు ఏడుకొండలు, వైస్ ఎంపీపీ అమరావతి సైదులు తదితరులు పాల్గొన్నారు.

నల్లగొండ : నల్లగొండ శాసనసభ్యులు కంచర్ల భూపాల్‌రెడ్డి ఆదివారం నార్కట్‌పల్లి వద్ద గల వివేరా హొటల్‌లో విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డిని కలిసి పుష్పగుచ్ఛం అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. శుభాకాంక్షలు తెలిపిన వారిలో మున్సిపల్ చైర్మెన్ మందడి సైదిరెడ్డి, న్యాయవాది జే. వెంకటేశ్వర్లు, మైనం శ్రీనివాస్, కౌన్సిలర్లు పున్న గణేష్, వట్టిపల్లి శ్రీనివాస్, పట్టణ పార్టీ కార్యదర్శి భువనగిరి దేవేందర్ తదితరులున్నారు.



బంగారు తెలంగాణ కాస్త అప్పుల తెలంగాణ

నవతెలంగాణ-మిర్యాలగూడ

బంగారు తెలంగాణ కాస్త అప్పుల తెలంగాణగా మారిందని బీసీ విద్యా సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జాజుల లింగం గౌడ్ ఆదివారం ఒక ప్రకటనలో ఆరోపించారు. అప్పులు చేసి మరీ ఊర్లో అభివృద్ధి పనులు చేస్తే, చేసిన పనులకు బిల్లులు రాక గతంలో సర్పంచ్‌ల ఆత్మహత్యల ఘటన మరవకముందే చేసిన పనులకు బిల్లులు రాక భూపాలపల్లి జిల్లా కాటారం మండలం చిద్నపల్లి ఉపసర్పంచ్ తిరుపతిరెడ్డి ఆత్మహత్య చేసుకోవడం బాధాకరమని పేర్కొన్నారు. ఎనిమిది నెలల క్రితమే అతని భార్య అప్పుల బాధ తట్టుకోలేక ఆత్మహత్య చేసుకుందని, ఇప్పుడు తిరుపతిరెడ్డి చనిపోవడంతో ఇద్దరు అమ్మాయిలు అనాదలయ్యారని, ఆ కుటుంబాన్ని రాష్ట్ర ప్రభుత్వమే ఆదుకోవాలని తెలిపారు. ఉపసర్పంచ్ మృతికి రాష్ట్ర ప్రభుత్వమే బాధ్యత వహించాలని, ఆ కుటుంబానికి 50లక్షల ఎక్స్‌గ్రేషియా చెల్లించాలని కోరారు.

మత్తుపదార్థాలకు బానిసకావొద్దు

నవతెలంగాణ-చింతపల్లి



యువత మత్తు పదార్థాలకు బానిస కావద్దని చింతపల్లి ఎస్సై ఈ. రమేష్ అన్నారు. ఆదివారం చింతపల్లి మండల కేంద్రంలో విలేకరుల సమావేశం ఆయన మాట్లాడుతూ యువత మద్యపానానికి బానిస కాకూడదని, చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని, అసాంఘిక కార్యక్రమాలకు చోటు చేసుకోకుండా సన్మార్గంలో నడవాలని ఆయన యువతను కోరారు. వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలు ఖచ్చితంగా పాటించాలన్నారు. పంట పొలాల్లో మద్యం సేవించి సీసాలను పగలగొడితే ఆ పెంకులు గుచ్చుకొని మూగజీవాలు మరణిస్తున్నాయని తెలిపారు. యువత మత్తు పదార్థాలకు అలవాటు పడితే జీవితంలో ఏమి సాధించలేరన్నారు. ఎవరైనా అసాంఘిక కార్యక్రమాలు చేపడితే చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. నూతన సంవత్సరంలో ప్రతి ఒక్కరు సంతోషంగా ఉండాలని, మండల ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు.

చెడుమార్గంలో పయనిస్తున్న యువత

- మద్యం మత్తులో చిత్తవుతున్న యువత
- సమాజంతో సంబంధం లేదు...ఏదైనా చేస్తాం
- బానిసలైన యువతను పట్టించుకోని తల్లిదండ్రులు
- మత్తులో ఎంతకైనా తెగిస్తున్న వైనం

నవతెలంగాణ-నాగార్జునసాగర్



పల్లెల్లో,పట్టణాల్లో అని తేడా లేకుండా ఎటు చూసినా యువత మద్యం మత్తులో తూగుతూ మరో ప్రపంచంలో విహరిస్తున్నామని తూలిపోతున్న యువతను కట్టడిచేసే వారే లేకుండా పోయారు.ఒకతరం యువత మత్తులో కొట్టుకు పోతుందా అని భయాందోళన చెందుతున్న మేధావులు.....సభ్య సమాజం తలగించుకునేలా ప్రవర్తిస్తున్న యువకులు.ప్రస్తుత జీవన విధానంలో ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో దూసుకువెళ్తున్న యువతలో కొందరు చెడు మార్గంలోకి వెళుతున్నారు. కొందరైతే అమానవీయ చర్యలకు పాల్పడుతూ మానవత్వానికే మచ్చ తెస్తున్నారు. ఇందుకు నాగార్జునసాగర్ హిల్ కాలనిలో ప్రాజెక్ట్ హౌస్ వద్ద మద్యం మత్తులో ఒక వర్గానికి చెందిన యువకులు మరో వర్గానికి చెందిన యువకులను టార్గెట్ చేసి బీర్ సీసాలతో దాడులు చేసి ముగ్గురు యువకులను గాయపర్చిన ఘటన చర్చనీయంగా స్థానికంగా ఈ ఘటన కలవరానికి గురిచేసింది. ఇవే కాకుండా అనేక సంఘటనలు నిదర్శనంగా నిలుస్తున్నాయి. చెడువ్యసనాలకు బానిసై తాను చేసిన అప్పులు తీర్చడానికి అడ్డాదారులు తొక్కుతున్నారు. యుక్తవయసులోకి అడుగుపెడుతున్న వారు ఇలాంటి వికృత చేష్టలకు దిగజారడానికి ఎన్నో కారణాలున్నాయి. మానసిక పరిపక్వత సరిగా లేకపోవడం, చెడువ్యసనాలకు బానిసలు కావడం, విలాసవంతమైన జీవన విధా నం, పాశ్చాత్య సంస్కృతికి దాసోహం కావడంతో కొందరు యువకులు అడ్డ దారుల్లో ప్రయాణిస్తున్నారు. ఈ పెడధోరణులను అరికట్టాల్సిన బాధ్యత సమాజంలోని ప్రతి ఒక్కరిపైన ఉంది. విలాసాల కోసం, డబ్బు కోసం, స్వల్పకాలంలోనే ఆర్థికంగా అందలాన్ని అందుకోవాలన్న తపనతో-కాలం కంటే వేగంగా పరుగులుతీస్తూ కొంతమంది యువతీ యువకులు తమ జీవితాలను చేతులారా పాడుచేసుకొంటున్నారు.



ఇంకొందరైతే తల్లిదండ్రులను, భార్యా పిల్లలకంటే వస్తువులపై మోజు పెంచుకుంటున్నారు. మరోవైపు తల్లిదండ్రులు కూడా పిల్లల పెంపకం పట్ల అంతగా శ్రద్ధవహించడం లేదు. పిల్లలకు ఏది మంచి? ఏది చెడు? అని చెప్పేవారు కరవయ్యారు. పిల్లలు తల్లిదండ్రులు, కుటుంబ పెద్దల మధ్య గడిపే సమయం చాలా తక్కువ కావడంతో అనుబంధాల గురించి అవగాహన లోపిస్తోంది. ఎక్కువ సమయాన్ని సెల్‌ఫోన్‌లు, ల్యాప్‌టాప్‌ల వినియోగానికే కేటాయిస్తూ ఉన్నారు. పాఠశాల దశనుండే పిల్లలు విలాసవంతమైన జీవితానికి అలవాటు పడుతున్నారు. తోటి స్నేహితులతో కలసి సినిమాలు సికార్లతో మొదలైన అలవాట్లు వారిని క్రమంగా పబ్‌లు, పార్టీల దాకా నడిపిస్తున్నాయి. మద్యం, సిగరెట్లు, డ్రగ్స్, అశ్లీల చిత్రాలకు బానిసలుగా మారుతున్నారు. 'నా జీవితం నేను ఎంజాయ్ చేస్తా..' అంటూ చివరకు స్నేహితుల ప్రాణాలను సైతం తీయడానికి వెనుకాడడం లేదు. ప్రస్తుతం పాశ్చాత్య సంస్కృతి ప్రభావం ఎలా ఉందో యువతను ఎటువైపు తీసుకువెళ్తుందో ఎవరూ చెప్పలేం.

పిల్లల జీవితాలను ఆనందమయం చేయాల్సిన బాధ్యత మనందరిపైన ఉంది. సోషల్ మీడియా ప్రభావంతో చెడుదారులలో పయనిస్తున్నవారికి, లైంగిక చర్యలకు ఉసిగొల్పబడేవారికి సరైన కౌన్సిలింగ్ ఇవ్వాలి. కొందరు యువకులు ఏదో మానసిక స్థితిలో గతి తప్ప డం వల్ల ఎన్నో అనర్థాలు జరుగుతున్నాయి. ప్రేమ వ్యవహారాలు, స్నేహితులతో గొడవలు హత్యలకు, ఆత్మహత్యలకు, యాసిడ్ దాడులకు దారితీస్తున్నాయి. రానున్న కాలంలో ఈ విష సంస్కృతి మహావృక్షంగా మారే ప్రమా దం పొంచి ఉంది.విలువలు పతనం కావడంతో సమాజంలో మానవ త్వం మంటకలుస్తోంది. మానవ సంబంధాలు క్షీణిస్తున్నాయి. ప్రేమకు, లైంగిక చేష్టలకు తేడా తెలియడం లేదు. స్నేహం కోసం ప్రాణాలు ఇవ్వాల్సిందిపోయి ప్రాణాలు తీసే పరిస్థితులు నెలకొంటున్నాయి. ప్రేమ అనే మాయలో ఉన్మాదులుగా మారుతున్న యువకులను సన్మార్గంలో నడిపించాలి. పోలీసు శాఖ ఆధ్వర్యంలో యువతకు ఎన్ని అవగాహన సదస్సులు నిర్వహించిన పట్టిపట్టనట్లు వ్యవహరిస్తున్నారు. యువత తల్లిదండ్రులు కూడా తమపిల్లలను చెడువ్యసనాలకు బానిస కాకుండా చూసుకోవాల్సిన బాధ్యత ఎంతైనా ఉంది.



మంత్రి సత్యవతి రోథోడ్‌ను కలిసిన సురేష్‌నాయక్

నవతెలంగాణ-చివ్వేంల



నూతన సంవత్సరం సందర్భంగా బంజారాహిల్స్ మినిస్టర్ క్వార్టర్స్‌లో తెలంగాణ రాష్ట్ర గిరిజన మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి సత్యవతి రాథోడ్‌ని ఆదివారం తెలంగాణ రాష్ట్ర ట్రైకార్ చైర్మెన్ ఇస్లావత్ రామచందర్ నాయక్‌తో కలిసి ఆలిండియా బంజారా సేవా సంఘం రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ బాణోత్ సురేష్ నాయక్ మర్యాదపూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపి పుష్పగుచ్ఛం అందజేశారు.

సభాస్థలిని పరిశీలించిన ఎంపీ ఉత్తమ్

నవతెలంగాణ-కోదాడరూరల్



మండల పరిధిలోని కోమరబండ గ్రామ శివారులోని మామిడితోటలో కాంగ్రెస్ పార్టీ ఆత్మీయ సమ్మేళనంకు సంబంధించి సభాస్థలిని నల్లగొండ ఎంపీ కెప్టెన్ ఉత్తమ్ కుమార్‌రెడ్డి, రాష్ట్ర పీసీసీ కార్యదర్శి చింతకుంట్ల లక్ష్మీనారాయణరెడ్డితో కలిసి శనివారం పరిశీలించారు. పార్కింగ్, భోజనాలకు ఎలాంటి ఇబ్బంది రావద్దని కార్యకర్తలను ఆదేశించారు. కాంగ్రెస్ పార్టీ శ్రేణులు భారీ సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చెయ్యాలని పిలుపునిచ్చారు.



జీపీ సిబ్బంది సహకారంతోనే గ్రామాలు పరిశుభ్రం

నవతెలంగాణ-చివ్వేంల

గ్రామపంచాయతీ సిబ్బంది సహకారంతోని గ్రామం పరిశుభ్రంగా ఉంటుందని సర్పంచ్ దొంగరి కోటేశ్వరరావు అన్నారు. ఆదివారం తుల్జారావు పేట గ్రామంలో నూతన సంవత్సరం సందర్భంగా సర్పంచ్ దొంగరి కోటేశ్వరరావు గ్రామపంచాయతి సిబ్బందిని సన్మానించి స్వీట్స్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో నోముల ప్రసాద్, లింగయ్య తదితరులు పాల్గొన్నారు.



గౌడ జనహక్కుల పోరాట సమితి అధ్యక్షులుగా కారింగుల

నవతెలంగాణ-మోతే

తెలంగాణ గౌడ జన హక్కుల పోరాట సమితి కోదాడ నియోజకవర్గం అధ్యక్షులుగా మండల పరిధిలోని రాఘవపురం ఎక్స్ రోడ్డు గ్రామానికి చెందిన కారింగుల శ్రీనివాస్‌గౌడ్ ఎన్నికయ్యారు. గౌడ జనాక్కుల పోరాట సమితి వ్యవస్థాపకులు వెలికట్టే విజయ్ కుమార్ గౌడ్ జిల్లా అధ్యక్షులు చిత్తలూరి నారాయణగౌడ్ ఆదేశాల మేరకు ఎన్నికచేశారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ నియోజకవర్గంలో గౌడుల హక్కుల సాధన కోసం ఉద్యమిస్తానని హామీనిచ్చారు. ఈ సందర్భంగా ఆయన సూర్యాపేట జిల్లా వైస్ చైర్మెన్ గోపగాని వెంకటనారాయణగౌడ్ చేతుల మీదుగా ఆదివారం నియామక పత్రాన్ని అందుకున్నారు. ఆయన వెంట కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షులు మారి పెద్ది శ్రీనివాస్ గౌడ్, కార్యదర్శి తాండూరి సైదులుగౌడ్, అధికార ప్రతినిధి చౌగాని వెంకటేశ్వర్లుగౌడ్, గౌడ పెద్దలు ఉన్నారు.

రామానుజులరెడ్డి రీ ఎంట్రీ...

- సూర్యాపేట గ్రాఫ్ మారేనా..?
- నేడు కమిషనర్‌గా బాధ్యతలు స్వీకరణ
- అభివృద్ధే ప్రధాన ఎజెండా
- లింగమంతుల జాతరకు ఏర్పాట్లు



నవతెలంగాణ-సూర్యాపేట

సూర్యాపేట మున్సిపల్ కమిషనర్‌గా పెద్దబల్లి రామానుజులరెడ్డి తిరిగి 2 వ సారి సోమవారం బాధ్యతలు తీసుకోనున్నారు. ఈయన గతంలో 2019 మార్చి 2 నుండి 2022 మే 20 వరకు సూర్యాపేట మున్సిపల్ కమిషనర్‌గా పని చేసిన విషయం తెలిసిందే. 38 నెలలో పట్టణంలో తనకంటూ ఒక 'మార్క్' తెచ్చుకున్న రామానుజులరెడ్డి తిరిగి రీ ఎంట్రీ ఇస్తున్నారు. 2019 జూలై 3న పాలక మండలి పదవికాలము ముగిసిన వెంటనే తెలంగాణ రాష్ట్ర విద్యుత్ శాఖా మంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి సూచనల మేరకు పట్టణ ప్రధాన సమస్య అయినా పాత జాతీయ రహదారి విస్తరణ పనులను 2019 జూలై28 హెడ్ పోస్ట్ ఆఫీస్ నుండి పుల్లారెడ్డి చెరువు వరకు చేపట్టారు. ఆనాడు భారీ భద్రతలతో భవనాలను డిస్మెంటల్ చేసి ఫెస్ 1 క్రింద రూ.957.00 లక్షలతో అభివృద్ధి పనులు ప్రారంభించారు. అభివృద్ధి పనులు నడుస్తున్న సమయంలోనే కొంత మంది గృహ యజమానులు కోర్టులో కేసు వేసి పనులు జరగ కుండా అడ్డు పడ్డారు. ఈలోపు మున్సిపల్ ఎన్నికలు రావడంతో ఆయన ఎన్నికలను సమర్ధ వంతంగా నిర్వహించారు. 2020 మార్చి 16 నుండి కరోనా కాలంలో ప్రజలు ఎవ్వరు బయటకు వెళ్లకుండా వున్న సమయంలో ఆయన మున్సిపల్ సిబ్బందితో ప్రజలకు కావాల్సిన నిత్యావసర సరుకులు, కూరగాయలు,పండ్లు, మెడిసిన్స్ నేరుగా ప్రజలకు సరఫరా అయ్యే విధంగా చేసి ప్రశంసలు పొందారు.ప్రతి రోజు వార్డ్ లలో హైడ్రోక్లోరిన్ స్ప్రేయింగ్ చేయించి కరోనా నివారణకు ప్రాణాలను లెక్క చేయకుండా సిబ్బంది తో కలిసి పని చేశారు. అదేవిధంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా తీసుకున్న హరిత హారం కార్యక్రమంలో భాగంగా పట్టణంలో 48 వార్డ్‌లలో మొక్కలను ఏర్పాటు చేయడం,నర్సరీలు,చిట్టడవిలు తదితర వాటిని ఏర్పాటు చేయించారు. 38 నెలలో సూర్యాపేట పట్టణంలో అనుమతి లేకుండా వెలిసిన వెంచర్లను డోజర్లు,జేసీబీ లతో దున్నించి మున్సిపాల్టీకి సుమారు 32 ఎకరాల భూమిని సంపాదించడంతో పాటు ప్రజలకు లే - అవుట్ లలో ప్లాట్ లు కొనుగోలు చేస్తే వచ్చే ప్రయోజనాల గురించి ఆయన వివరించారు. భవన నిర్మాణాల అనుమతికి దరఖాస్తు చేసిన లబ్ధి దారులు ఎవ్వరికీ ఒక రూపాయి ఇవ్వవద్దని చెప్పి నేరుగా వారికి ఫోన్ చేసి ఇండ్లకు అనుమతులు ఇచ్చి ప్రజల మన్ననలు పొందారు. తన 3 సంవత్సరాల పాలన కాలంలో ప్రతి రోజు వార్డ్ లలో తిరుగుతూ పారిశుధ్య నిర్వహణ,నీటి సరఫరా నిర్వహణ ,అభివృద్ధి పనులను పరిశీలించి అధికారులకు,సిబ్బందికి సూచనలు ఇచ్చి పనులు చేయించారు.ముక్కు సూటిగా వ్యవహరించడం వల్ల కొంత మంది పాలక వర్గ సభ్యులకు, ప్రజలకు ఇబ్బంది పడ్డప్పటికి అభివృద్ధిలో మాత్రం ఆయన కాంప్రమైజ్ కాలేదు. 2021 జాతరను సమర్ధ వంతంగా నిర్వహించి ప్రజల మన్నలను పొందారు. పాలక మండలి సహకారంతో స్మశాన వాటికలు, పార్క్ లు , రోడ్లు, పబ్లిక్టాయిలెట్లు, వెజ్ -నాన్ వెజ్ మార్కెట్, కమర్షియల్ షాపింగ్ కంప్లెక్స్ ,హిందూ స్మశానమును మహా ప్రస్థానంగా మార్చు పనులను,హెడ్ పోస్ట్ ఆఫీస్ నుండి ఎస్ .వి కాలేజీ వరకు రోడ్డు విస్తరణ పనులను,డాగ్ షెడ్ పనులు లాంటి వివిధ అభివృద్ధి పనులను చేపట్టినారు.ఈ క్రమంలో పట్టణంలో అభివృద్ధి పరంగా పని రాక్షసుడి గా పెరుగాంచారు.ఈ నేపథ్యంలో కుటుంబ సభ్యుల అనారోగ్యము వల్ల అత్యవసర పరిస్థితులలో ఇక్కడి నుండి ఆయన బదిలీ పై వెళ్లిన విషయం తెల్సిందే. అనంతరం ఆయన స్థానంలో మున్సిపల్ కమిషనర్ గా వచ్చిన బైరెడ్డి సత్యనారాయణరెడ్డి అడ్మినిస్ట్రేషన్ లో పూర్తి విఫలం అయ్యారనే విమర్శలు వెల్లువెత్తాయి. అదేవిధంగా పారిశుద్ధ్య, నీటి సరఫరా నిర్వహణ అస్తవ్యస్తంగా తయారు కావడం, అభివృద్ధి పనులను పక్కకు పెట్టి స్వలాభమే ధ్యేయంగా పని చేయడం లాంటి చర్యలతో అభివృద్ధి కుంటు పడింది. ఇది గాక పలు పనులలో భారీ యెత్తున అవినీతికి పాల్పడినట్లు ఆరోపణలు వెల్లువెత్తాయి. ప్రజల సమస్యలను వదిలడంతో పాటు పరిపాలన విషయాలలో తప్పిదాలు చేయడం,అవసరం లేని పనులకు లక్షలలో నిధులు కేటాయించి అవినీతి కి పాల్పడినట్లు విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.ఇది గాక భవన నిర్మాణము, అనుమతి లేని వెంచర్ల ఏర్పాట్లలో ,ఇంటి నెంబర్ కేటాయింపులో కూడా అవకతవకలు జరిగాయనే విమర్శలు నెలకొన్నాయి. డాగ్ షెడ్ నిర్మాణం పని,పార్కులు,కమ్యూనిటీ హాల్స్ నిర్మాణము పూర్తి అయ్యి ఆరు నెలలు ఆయిన వాటిని నేటికీ ప్రారంభించ లేదు.ఖమ్మం రోడ్డు నుండి రాఘవ ప్లాజ్ రోడ్డు విస్తరణలో భాగంగా నూతనంగా మంచి నీటి పైపు లైన్ వేసి 4 నెలలు ఆయిన నేటికీ 34,35 వార్డ్ ప్రజలకు చుక్క నీరు రాక పోవడం ఎక్కడా వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా అభివృద్ధి పనులు మారాయి. ఈ రకంగా పట్టణంలో అభివృద్ధి పనులు కుంటు పడి ప్రజలు, కౌన్సిలర్ల నుండి విమర్శలు వెల్లువెత్తడం లాంటి పరిణామాలతో పట్టణం అస్తవ్యస్తంగా మారింది.ఇది గాక ప్రజలకు మెరుగైన సేవలు, పెండింగ్ పనులు,ఫిబ్రవరి లో ప్రారంభం కానున్న తెలంగాణ లోనే రెండవ అతి పెద్ద జాతర నిర్వహణ తదితర అభివృద్ధి పనులు యుద్ధప్రాతిపదికన పూర్తి కావడం కోసం మంత్రి జగదీష్ రెడ్డి రామనుజుల రెడ్డి ని తిరిగి కమిషనర్‌గా రీ ఎంట్రీ చేసినట్లు తెలుస్తోంది.ఏదిఏమైనా రానున్నది ఎన్నికల కాలం కాబట్టి అభివృద్ధి విషయంలో ఎంతటి





సమస్యనైనా కాంప్రమైజ్ కాకుండా "మొండి ఆఫీసర్"గా పేరుగాంచిన రామానుజులరెడ్డి రాకతో అభివృద్ధి పరుగులు పెడుతుందేమో చూడాలి.

రామ్మోహన్‌రెడ్డి నేటి తరానికి ఆదర్శప్రాయుడు

- మంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి

నవతెలంగాణ-సూర్యాపేట

సామాజిక చైతన్యం కలిగిన సూర్యాపేట ఆనాడు విద్యారంగంలో వెనకబడి వుందన్న విషయం గ్రహించి పట్టణంలో డిగ్రీ కళాశాల, ఇంజనీరింగ్ కళాశాలల ఏర్పాటుకు కృషి చేసిన వేదరె రామ్మోహన్‌రెడ్డి నేటి తరానికి ఆదర్శప్రాయుడని రాష్ట్ర విద్యుత్‌శాఖ మంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి అన్నారు. నూతన సంవత్సరం సందర్భంగా ఆదివారం స్థానిక జమ్మిగడ్డలోని అరవింద ధ్యానకేంద్రంలో వెదిరె రామ్మోహన్‌రెడ్డి జీవిత చరిత్ర సంచికను ఆయన ఆవిష్కరించి మాట్లాడారు. పట్టణంలో ఆనాడు రెడ్డి హాస్టల్ నిర్మాణం చేసి పేద విద్యార్థులకు వసతి కల్పించారన్నారు. ఆయన చేసిన సేవలను స్మరిస్తూ, జమ్మిగడ్డలో వెదిరె రామ్మోహన్ రెడ్డి విగ్రహాన్ని ఏర్పాటు చేస్తామని మంత్రి తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పాటిల్ హేమంత్ కేశవ్, మున్సిపల్ చైర్ పర్సన్ పెరుమాళ్ల అన్నపూర్ణ, అదనపు కలెక్టర్ మోహన్‌రావు, జెడ్పీ వైస్ చైర్మెన్ గోపగాని వెంకట నారాయణ, జిల్లా గ్రంథాలయ చైర్మెన్ నిమ్మల శ్రీనివాస్‌గౌడ్, బీఆర్ఎస్



పార్టీ రాష్ట్ర కార్యదర్శి వై. వెంకటేశ్వర్లు, ఉప్పల ఆనంద్, బీఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు సవరాల సత్యనారాయణ, మాజీ మున్సిపల్ చైర్మెన్ జుట్టుకొండ సత్యనారాయణ, అంగిరేకుల నాగార్జున, కర్నాటి కిషన్, తంగెళ్ల కరుణాకర్‌రెడ్డి, మీలా మహదేవ్, పెద్దిరెడ్డి గణేష్, ధ్యానమండలి సభ్యులు పర్వతం శ్రీధర్, కొల్లు మధుసూదనరావు, వెదిరె వెంకటరమణరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

అత్యున్నతమైన ఉద్యోగాన్ని త్యాగం చేసి రాజకీయాల్లోకి వచ్చా

- ఒక్క ఓటు తగ్గినా రాజకీయాలనుండి తప్పుకుంటా
- ఎంపీ ఉత్తమ్‌కుమార్‌రెడ్డి

నవతెలంగాణ-కోదాడరూరల్

దేశంలోనే అత్యున్నతమైన ఉద్యోగాన్ని త్యాగం చేసి రాజకీయాల్లోకి వచ్చినప్పటి నుండి ఏ పదవిలో ఉన్న ఏ హెూదాలో ఉన్న హెూదా ఉన్నా లేకపోయినా ప్రజల వెంట ఉండి పనిచేస్తున్నానని ఎంపీ ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. ఆదివారం పట్టణంలోని కొమరబండ వద్ద మామిడి తోటలో ఏర్పాటు చేసిన ఆత్మీయ సమ్మేళనంలో ఆయన పాల్గొని మాట్లాడారు. వరుసగా ఐదుసార్లు ఎమ్మెల్యేగా, ఒకసారి ఎంపీగా గెలిచానని ఇది అరుదైన రికార్డు అన్నారు. కార్యకర్తలు మూల స్తంభాలని కార్యకర్తల ఆశీస్సులతోనే తాను గెలిచానన్నారు. జిల్లా అధికారులు జిల్లా అధికారుల ప్రవర్తించడం లేదని, పోయేకాలం వచ్చినప్పుడు ఇలాగే ప్రవర్తిస్తారన్నారు. ప్రజలు నిశ్శబ్దంగా గమనిస్తున్నారని త్వరలో తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని హెచ్చరించారు. అహంకార ధోరణులు, కళ్ళు తలకెక్కిన వైఖరి ప్రజలు గమనిస్తున్నారని సరైన సమయంలో సరైన బుద్ధి చెబుతారని ఆయన ధ్వజమెత్తారు. కోదాడ హుజూర్నగర్ నియోజకవర్గాల్లో విజయం సాధిస్తున్నామన్నారు. రెండు నియోజకవర్గాల్లో 50 వేల మెజార్టీ కి ఒక్క ఓటు తగ్గిన రాజకీయాలనుండి తప్పుకుంటామన్నారు. కోదాడ హుజూర్నగర్ నియోజకవర్గాల్లో 1994 నాటినుండి నేటి వరకు తనను నమ్ముకొని వేలాదిమంది నాయకులు కార్యకర్తలు ఉన్నారన్నారు. కార్యకర్తలకు ఏ కష్టం వచ్చినా ఈ ఉత్తమ్ అన్న అండగా ఉంటాడని ఇచ్చారు. రాజకీయాల కంటే ముందు దేశ సరిహద్దుల్లో వాయు సేనలో సైనికునిగా పనిచేసే దేశ రక్షణ కోసం జీవితం త్యాగం చేశానన్నారు. రాజకీయాల్లోకి వచ్చిన తమ దంపతుల జీవితాలు కోదాడ హుజూర్‌నగర్ ప్రజలకు అంకితం చేస్తున్నామన్నారు. ఆత్మీయ సమ్మేళనానికి 10,000 మంది స్వచ్ఛందంగా తరలిరావడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. కొందరు కావాలని తనపై దుష్ప్రచారం చేస్తున్నారని, దీని కార్యకర్తలు తిప్పి కొట్టాలన్నారు. ఐదుసార్లు ఎమ్మెల్యేగా, మంత్రిగా ఎంపీగా టీపీసీసీ రాష్ట్ర అధ్యక్షునిగా పనిచేసిన తనకు ఎక్కడా కూడా సొంత ఇల్లు లేదని హైదరాబాద్ హుజూర్‌నగర్ లో కానీ కోదాడలో కానీ హైదరాబాదులో కిరాయి



ఇళ్లలోనే ఉన్నానని, కోదాడలో ఇటీవల 300 గజాల్లో చిన్నపాటి ఇల్లుకట్టుకుంటున్నానని తెలిపారు. ఒకసారి ఎమ్మెల్యేగా అయిన వ్యక్తి 8 కోట్ల రూపాయలతో ఇల్లు కడుతున్నారని విమర్శించారు. పేరు చెప్పి ఆరోపణ చేయడం లేదని కోదాడలో మట్టి, లిక్కర్, మైన్స్ మైండ్స్ వ్యాపారాలు జరుగుతున్నాయన్నారు. కార్యకర్తలు మనోనిబ్బరంతో పని చేయాలన్నారు. హుజూర్నగర్‌లో, కోదాడలో జరిగిన అభివృద్ధి తన హయాంలోనే జరిగిందని చెప్పారు. ఆత్మీయ సమ్మేళనంలో ఆటపాట నిర్వహించిన కళాకారులను అభినందించారు. సమ్మేళనం విజయవంతం చేసిన స్థానిక నాయకులను పేరుపేరునా అభినందించారు. మాజీ ఎమ్మెల్యే గత 30 సంవత్సరాలుగా తమ కుటుంబం కోదాడ హుజూర్నగర్ నియోజకవర్గాల ప్రజలకు అంకితం చేశామన్నారు. ఆత్మీయ సమ్మేళనానికి నియోజకవర్గ వ్యాప్తంగా గ్రామ గ్రామం నుండి భారీగా కార్యకర్తలు తరలివచ్చారు. ఈ ఆత్మీయ సమ్మేళనంలో టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శి సీహెచ్ లక్ష్మీనారాయణ రెడ్డి, నల్లగొండ గద్దర్ నరసింహారెడ్డి, మిమిక్రీ ఆర్టిస్ట్ రమేష్, నాయకులు వంగవీటి రామారావు, తూమాటి వరప్రసాద్ రెడ్డి, ,మైనార్టీ నాయకులు బషీర్, పిఎసిఎస్ మాజీ చైర్మెన్ చింతలపాటి శ్రీనివాసరావు, సంపేట రవి, కందుల కోటేశ్వరరావు, రజనీకాంత్, షాబుద్దీన్, యాదగిరి, కోటిరెడ్డి, కర్రీ శివ, సుబ్బారావు, పాంపాటి శ్రీను, పాలేటి రామారావు, శివారెడ్డి, అన్ని మండలాల మండల పార్టీ అధ్యక్షులు, గ్రామ శాఖ అధ్యక్షులు, సర్పంచులు, ఎంపీటీసీలు, కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

వ్యాయామశాలతోనే ఆరోగ్యం, శారీరక దృఢత్వం

- ఒత్తిళ్లకు వ్యాయామం మంచి ఔషధం
- ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్

నవతెలంగాణ-కోదాడరూరల్

వ్యాయామశాలతోనే ఆరోగ్యం శారీరక దృఢత్వమని ఎమ్మెల్యే బోల్లం మల్లయ్యయాదవ్ అన్నారు. అధిక పట్టణంలోని హుజూర్‌నగర్ రోడ్‌లో నూతనంగా ఏర్పాటు చేసిన అభి ఫిట్నెస్ స్టూడియోను వ్యాయామశాలను జిమ్‌ను ప్రారంభించి మాట్లాడారు. మారుతున్న ఆహారపు అలవాట్లకు పెరుగుతున్న ఒత్తిడిలకు వ్యాయామం దివ్య ఔషధం అన్నారు. యువత దుర అలవాటులకు బానిసలు కాకుండా వ్యాయామంతో ఆరోగ్యాలను కాపాడుకోవాలన్నారు. వ్యాయామంతో శారీరక సౌష్టవం, మానసిక దృఢత్వం చేకూరుతాయన్నారు. ఆధునిక పరికరాలతో వ్యాయామశాలను ఏర్పాటు చేసిన నిర్వాహకులను అభినందించారు. యువత వ్యాయామశాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ సందర్భంగా నిర్వాహకులు ఎమ్మెల్యేను ఘనంగా



సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ చింతా కవిత రాధారెడ్డి, బీఆర్ఎస్ పార్టీ నాయకులు చందు నాగేశ్వరరావు, వెంపటి మధు, మాజీ సర్పంచ్ సత్యబాబు, నిర్వాహకులు వీరారెడ్డి మల్లు వీరారెడ్డి, దొంతి రెడ్డి శ్రీకాంత్ రెడ్డి, మున్సిపల్ కౌన్సిలర్లు ,డాక్టర్ సురేష్, రజిని, గ్రంథాలయ చైర్మన్ రహీం, నెమ్మది ప్రకాష్ బాబు, తదితరులు పాల్గొన్నారు.

మంత్రికి శుభాకాంక్షలు తెలిపిన పలువురు అధికారులు, నాయకులు



నవతెలంగాణ-సూర్యాపేట

ఆంగ్ల నూతన సంవత్సరం సందర్భంగా రాష్ట్ర విద్యుత్‌శాఖ మంత్రి గుంతకండ్ల జగదీశ్ రెడ్డికి జిల్లా కలెక్టర్ పాటిల్ హేమంత్ కేశవ్, ఎస్పీ రాజేంద్రప్రసాద్‌లు శుభాకాంక్షలు తెలిపారు. ఆదివారం పట్టణంలోని అరవింద ఆశ్రమం, క్యాంపు కార్యాలయంలో జిల్లా కలెక్టర్, ఎస్పీ, ఇతర జిల్లా అధికారులు,



ఉద్యోగులు మంత్రిని మర్యాదపూర్వకంగా కలిసి పూల బొకేలు అందజేసి నూతన సంవత్సరం శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ నూతన సంవత్సరంలో మంత్రికి అన్ని రంగాలలో కలిసి రావాలని కోరుతూ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మహాత్మా గాంధీ జీవిత చరిత్ర పుస్తకాన్ని మంత్రికి అందజేశారు. శుభాకాంక్షలు తెలిపిన వారిలో జిల్లా అదనపు కలెక్టర్ ఎస్. మోహన్‌రావు, సూర్యాపేట ఆర్డీవో రాజేంద్ర కుమార్, కలెక్టరేట్ ఏవో శ్రీదేవి, జిల్లా సమాచార పౌర సంబంధాల అధికారి ఏ. రమేష్ కుమార్, డీఆర్‌డీఓపీడీ కిరణ్ కుమార్ తదితరులున్నారు.

మైనార్టీ ఉద్యోగుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో..

జిల్లాలో ఉద్యోగుల సంక్షేమం కోసం కృషి చేస్తామని విద్యుత్‌శాఖ మంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి అన్నారు. నూతన సంవత్సర సందర్భంగా తెలంగాణ రాష్ట్ర మైనారిటీ ఉద్యోగుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఆదివారం స్థానిక క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో ఎంప్లాయిస్ సంఘం క్యాలెండర్‌ను ఆయన ఆవిష్కరించి మాట్లాడారు. ఉద్యోగులకు ఎలాంటి



సమస్యలు ఉన్న తన దృష్టికి తీసుకొని వస్తే పరిష్కరిస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్పర్సన్ పెరుమాళ్ళ అన్నపూర్ణ, సంఘం జిల్లా అధ్యక్షులు షేక్ బడే సాహెబ్, ప్రధాన కార్యదర్శి జాఫర్, కౌన్సిలర్ తాహెర్ పాషా, గౌరవ అధ్యక్షులు షబ్బీర్, కోశాధికారి జానీ పాషా, ఖలీల్, అల్లావుద్దీన్, రఫీ, జానీ బాబు, ఉస్మాన్, షరీఫ్ తదితరులు పాల్గొన్నారు.

పెన్ పహాడ్ :సూర్యాపేట జిల్లా కేంద్రంలోని మంత్రి క్యాంపు కార్యాలయంలో ఆదివారం మంత్రి జగదీశ్‌రెడ్డిని కలిసి ఆంగ్ల నూతన సంవత్సర సందర్భంగా బుకేను అందజేసి మండల బీఆర్ఎస్ నాయకులు ఎంపీపీ నెమ్మాది భిక్షం ఆధ్వర్యంలో శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ జిల్లా నాయకులు మామిడి అంజయ్య, మండలాధ్యక్షులు దొంగరి యుగేందర్, సర్పంచ్లు చెన్ను శ్రీనివాసరెడ్డి, బిట్టు నాగేశ్వర్‌రావు, ఇంద్రసేనారావు, మిర్యాల వెంకటేశ్వర్లు, సముద్రాల రాంబాబు, ఆవుల అంజయ్య, పేర్ల శ్రీధర్, రవి యాదవ్, కోఆప్షన్ సభ్యులు షేక్ రఫి, దంతాల వెంకటేశ్వర్లు, బోగాది సైదిరెడ్డి, బోల్లెద్దు వినయ్ తదితరులు పాల్గొన్నారు.


క్యాలెండర్ ఆవిష్కరణ

నవతెలంగాణ-చివ్వెంల



నూతన సంవత్సరం సందర్భంగా ఆదివారం ఖాసీంపేట బేతెస్థ ప్రార్ధన మందిరంలో సూర్యాపేట జిల్లా పాస్టర్స్ అసోసియేషన్ అధ్యక్షులు బిషప్ డాక్టర్ దుర్గం ప్రభాకర్ ఆధ్వర్యంలో నూతన సంవత్సరం 2023 క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. అనంతరం కేక్ కట్ చేసి, మిఠాయిలు పంచిపెట్టి దేశ ప్రజలందరూ క్షేమంగా ఉండాలని ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బిషప్ మోజెస్, ఏసుపాదం, సాగర్, నాగేశ్వరరావు, దావీద్, ప్రభాకర్‌రెడ్డి, అంబేద్కర్, జానయ్య, ఉపేందర్, విజయ్, వెంకన్న సంఘస్తులు తదితరులు పాల్గొన్నారు.

పెన్ పహాడ్ :నూతన సంవత్సర వేడుకను మండల పరిధిలోని చీదెళ్ల గ్రామంలో గల పెనుయేలు వర్షిప్ కేంద్రంలో పెనుయేలు సంఘాల అధ్యక్షులు, సంఘకాపరి పాస్టర్ జెజె సామ్యూల్ సన్ ఆధ్వర్యంలో నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆదివారం ఘనంగా ఆవిష్కరించారు.



తొలుత చర్చిలో వాగ్దానాల కార్డులు, నూతన సంవత్సర కేక్ కటింగ్ లాంటి కా ర్య క్ర మా ల ను నిర్వహించారు. ఈ సందర్భంగా పాస్టర్ సామ్యూల్ సన్ మాట్లాడుతూ నూతన సంవత్సరంలో ప్రజలు సుఖ సంతోషాలతో ఆ భగవంతుడు ప్రతి ఒక్కరిని చల్లగా చూడాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సంఘపెద్దలు మాణిక్యమ్మ, పౌలు, లాజరు, వీరాచారి, హుసేన్, సైమన్, రమేష్, మార్థమ్మ, సువార్తమ్మ తదితరులు పాల్గొన్నారు.


నూతన సంవత్సర వేడుకలు

నవతెలంగాణ-సూర్యాపేట




ప్రజలు సుఖ సంతోషాలతో పండుగలను జరుపుకోవాలని బీఆర్ఎస్ నాయకులు శనగాని రాంబాబుగౌడ్ అన్నారు. ఆదివారం స్థానిక ఖమ్మం క్రాస్ రోడ్డు వద్ద మైనార్టీ నాయకులు సాజిద్ ఖాన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన నూతన సంవత్సర వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరై కేక్ కట్ చేసి స్వీట్స్ పంపిణీ చేసి మాట్లాడారు. పాడిపంటలు పండి ఆర్థికంగా అభివృద్ధి చెందాలన్నారు. ఈ సందర్భంగా హిందువులు, ముస్లింలు, క్రైస్తవుల సర్వమత నాయకులు హాజరుకావడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఇమ్రాన్, సతీష్, వెంకటేష్, సందీప్, వీరన్న, చోటు, జావీద్, రఫీ, పాషా తదితరులు పాల్గొన్నారు.

చివ్వెంల : ఆంగ్ల నూతన సంవత్సరం సందర్భంగా ఆదివారం చివ్వెంల మండల కేంద్రంలోని మన్నా చర్చిలో నూతన సంవత్సర వేడుకలు ఘనంగా నిర్వహించారు. మన్నా చర్చి సంఘకాపరి పాస్టర్ సామ్యేల్ ఎస్తేర్ రాణి ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి, స్వీట్‌లు పంపిణీ చేసి ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహించారు. బెన్నీ, విన్నీ సారథ్యంలో సంగీత పరిచర్య పాటలతో ఆకట్టుకున్నారు. ఈ కార్యక్రమంలో మన్నా చర్చ్ సంఘస్తులు, గ్రామ పెద్దలు, తదితరులు పాల్గొన్నారు.



మద్దిరాల :మండల కేంద్రంలో మద్దిరాల గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నలమాస ఉపేందర్ ఆధ్వర్యంలో ఆదివారం నూతన సంవత్సర వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భారీ కేక్ కట్ చేసి మండల ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు మల్లారపు ఖాశీ, కసనబోయాన లింగమూర్తి, కసనబోయిన శేఖర్, సుల్తాన్ నరేష్, పోతరాజు మహేష్, నీలకూర్తి స్వామి, శ్రీను, మహేష్ తదతరులు పాల్గొన్నారు.



రమనేశ్వరంలో ప్రత్యేక పూజలు
నవతెలంగాణ-భువనగిరిరూరల్

మండలంలోని నాగిరెడ్డిపల్లి గ్రామంలో ఆదివారం రమణానంద మహర్షి ఆశ్రమంలో భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం ఆశ్రమములో



అన్నదానం కార్యక్రమం నిర్వహించారు.సుమారు వెయ్యి మందికి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భక్తులు పెద్దఎత్తున పాల్గొన్నారు.



అనుదినం జనస్వరం

నవతెలంగాణ

సమగ్ర తెలుగు దినపత్రిక

యాదాద్రిభువనగిరి

4

సోమవారం 02 జనవరి 2023

వ్యాయామ ఉపాధ్యాయునికి సన్మానం
నవతెలంగాణ-ఆలేరుటౌన్



వ్యాయామ ఉపాధ్యాయులు, ఫ్రెండ్స్ క్లబ్ అధ్యక్షులు పూల నాగయ్య జన్మదినం పురస్కరించుకొని మండలకేంద్రంలో ఆదివారం సభ్యులు కేక్ కట్ చేసి, శాలువా పాలమాలతో ఘనంగా సన్మానించారు. జిల్లావ్యాప్తంగా క్రీడలను ప్రోత్సహిస్తూ, రాష్ట్ర పోటీలలో పాల్గొనేలా చేస్తున్న ఆయన్ను అభినందించారు.ఈ కార్యక్ర మంలో సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మంగనర్సింహులు, గ్రంథాలయ డైరెక్టర్ ఆడెపు బాలస్వామి, చింతకింది కృష్ణ, గంగాధరి శ్రావణ్, జింకలరామకృష్ణ, మందులకృష్ణ, ఇతర సభ్యులు పాల్గొన్నారు.



మండల స్థాయి క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభం
నవతెలంగాణ-వలిగొండరూరల్

మండలంలోని వెల్వర్తిలో నిర్వహించే మండల స్థాయి క్రికెట్ టోర్నమెంట్‌లో మొత్తం 24 టీములు రావడం జరిగింది. ప్రారంభోత్సవానికి ముఖ్యఅతిథిగా హాజరైన బీఆర్ఎస్ మండల అధ్యక్షులు తుమ్మల వెంకటరెడ్డి టోర్నమెంట్‌ను ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో వెల్వర్తి సర్పంచ్ పసల అన్నమేరి శౌరి, వెల్వర్తి గ్రామ శాఖ అధ్యక్షులు కల్యారి రాములు, వలిగొండ పట్టణ అధ్యక్షులు ఎమ్మె లింగస్వామి, క్రీడాల ఆర్గనైజింగ్ కూచిమల్ల సుధాకర్, నామాల ఉప్పలయ్య, కడివేరి యాదగిరి, దశరథ, యూత్ నాయకులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



ప్రభుత్వాస్పత్రిలో పండ్లు పంపిణీ
నవతెలంగాణ-ఆలేరుటౌన్

తెలంగాణ రాష్ట్ర షిప్స్ అండ్ గోట్స్ చైర్మెన్ దూదిమెట్ల బాలరాజు జన్మదిన సందర్భంగా మండలకేంద్రంలో ఆదివారం వద్ద పండ్లు పంపిణీ చేశారు.ఈకార్యక్రమంలో జిల్లా గొర్లకాపరుల సంఘం డైరెక్టర్ జల్లి నర్సింహులు, టీఆర్ఎస్వీ నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి బండ జహంగీర్, బుడిగి ఐలయ్య, రాము,బాబు తదితరులు పాల్గొన్నారు.



యాదగిరిరెడ్డి ఆశయాలు సాధిస్తాం
నవతెలంగాణ-సంస్థాన్‌నారాయణపురం

కొసనం యాదగిరిరెడ్డి ఆశయాలు సాధిస్తామని సర్పంచ్ అలివేలు అన్నారు.ఆదివారం మండలంలోని లచ్చమ్మ గూడెం గ్రామంలో నిర్వహించిన సీపీఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ నాయకులు కొసనం యాదగిరిరెడ్డి వర్ధంతి సభలో ఆమె మాట్లాడారు.యాదగిరిరెడ్డి అకాల మృతి గ్రామ అభివృద్ధికి తీరని లోటన్నారు.ఆయన ఆశయ సాధనకు,కార్యకర్తలు గ్రామ ప్రజలకు కృషి చేయాలని కోరారు.అంతకుముందు ఆయన చిత్రపటానికి పలువురు పూలమాలలేసి నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో ఆ పార్టీ నాయకులు శీలం స్వామి, మందడి అమరేందర్‌రెడ్డి, బొడ్డు అబ్బయ్య, కొర్ర సర్వన్, వనంయాదయ్య వనం మల్లేష్, బల్గూరి మల్లేష్, ప్రవీణ్‌రెడ్డి, తదితరులు ఉన్నారు.



ఎమ్మెల్యేకు పుష్పగుచ్ఛం అందజేత
నవతెలంగాణ-ఆలేరురూరల్

ఆలేరు మండలం కొలనుపాక గ్రామ సర్పంచ్ ఆరుట్ల లక్ష్మీప్రసాద్‌రెడ్డి నూతన సంవత్సరం సందర్భంగా ఆలేరు శాసనసభ్యురాలు ప్రభుత్వ విప్ గొంగిడి సునీత మహేందర్‌రెడ్డికి పుష్పగుచ్ఛం అందజేసి 2023 నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు..



బుడిగె జంగాలకాలనీలో కుర్చీలు బహూకరణ
నవతెలంగాణ-ఆలేరుటౌన్

మండలకేంద్రంలోని బుడిగెజంగాలకాలనీలో ఆదివారం టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి,కాంగ్రెస్ ఆలేరు నియోజకవర్గ ఇన్‌చార్జి బీర్ల అయిలయ్య కాలనీవాసులు కూర్చునేందుకు కోరిన వెంటనే బీర్ల ఫౌండేషన్ ఆధ్వర్యంలో కుర్చీలను బహూకరించారు.అనంతరం శ్రీ కనకదుర్గ ఆలయంలో ప్రత్యేకపూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో నీలం. పద్మా వెంకటస్వామి, కె.వెంకటేశ్వరరాజు, ఎంఏ.ఎజాజు, కె.సాగర్‌రెడ్డి, ఎండి.జైనువద్దీన్, సిరిగిరి. విద్యాసాగర్, పోరాల సతీష్ పాల్గొన్నారు.

యాదాద్రి క్షేత్రాన్ని ప్రసిద్ధపుణ్యక్షేత్రంగా తీర్చిదిద్దిన కేసీఆర్

- యాదాద్రి శ్రీ లక్ష్మీనారసింహున్ని దర్శించుకున్న మంత్రి ఎర్రబెల్లి
- రాష్ట్ర ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు
- భక్తుల చిరకాల వాంఛ ఉత్తర ద్వారదర్శనం అదృష్టం

నవతెలంగాణ-భువనగిరిరూరల్/యాదగిరిగుట్ట



సీఎం కేసీఆర్ యాదాద్రి క్షేత్రాన్ని ప్రసిద్ధ పుణ్యక్షేత్రంగా తీర్చిదిద్దారని రాష్ట్ర తెలంగాణ పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు అన్నారు.ఆదివారం ఆయన సతీమణి ఉషాతో కలిసి యాదాద్రి లక్ష్మీనర్సింహస్వామిని దర్శించుకున్నారు.ఆయనకు వేదపండితులు, ఆలయ అధికారులు, అర్చకులు సాదర స్వాగతం పలికారు. స్వామివారిదర్శనం అనంతరం వేద ఆశీర్వచనం ఇచ్చారు. అనంతరం ఆలయ ప్రాంగణంలో మీడియాతో మాట్లాడారు. ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వములో తెలంగాణ ప్రజలకు 8 ఏళ్ల నుంచి శుభం జరుగుతుందన్నారు. రైతులు, సామాన్యులు, ప్రతి ఒక్కరూ సంతోషంగా ఉన్నారు. అన్ని కార్యక్రమాల్లో, అభివృద్ధిలో ముందుకు పోయామన్నారు.కేంద్రం సహకరించకపోయినా భగవంతుని ఆశీర్వాదంతో రాష్ట్ర ప్రభుత్వం ఇంకా ముందుకు పోతుందన్నారు.యాదాద్రి లక్ష్మి నరసింహ స్వామి ఆలయాన్ని బాగా అభివృద్ధి చేశారన్నారు. భక్తులు అంతా సంతోషంగా ఉన్నారన్నారు. చిన్న, చిన్న వసతులు పూర్తి అయితే ఇంకా బాగుంటుందన్నారు. ప్రజలు పెద్దఎత్తున వస్తున్నారన్నారు.తిరుపతితో సమానంగా అభివృద్ధి జరిగిందన్నారు. ప్రతి నూతన సంవత్సరంలక్ష్మీనర్సింహస్వామి దర్శించుకుంటానన్నారు.40 ఏండ్లుగా స్వామివారిని దర్శించుకుంటున్నట్టు తెలిపారు.ఏ కార్యక్రమం చేసినా స్వామి ఆశీర్వాదంతో మొదలుపెడ్తానన్నారు.ఈరోజు ఈ దేవాలయ వైభవం చూశాక చాలా సంతోషం కలుగుతుందన్నారు.ఇందుకు ముఖ్యమంత్రి కేసీఆర్‌కు ధన్యవాదాలు అన్నారు.భక్తుల చిరకాలవాంఛ ఉత్తర ద్వార దర్శనం రేపటి నుంచి ప్రారంభం కావడం నిజంగా సంతోషకరమన్నారు.అనంతరం ఆలయంలో వసతులు ఎలా ఉన్నాయని భక్తులను అడిగి తెలుసుకున్నారు.

2023 సంవత్సరానికి స్వాగతం పలుకుతూ వేడుకలు

నవతెలంగాణ-ఆలేరుటౌన్



మండలకేంద్రంలో ఆదివారం 2023 సంవత్సరానికి స్వాగతం తెలుపుతూ ప్రజలు వివిధ రూపాలలో మహిళలు ముగ్గులు వేస్తూ స్వాగతం పలికారు.ప్రధాన ఆలయాలు శ్రీ కనకదుర్గ ఆలయం, శివాలయం, శ్రీ రంగనాయక ఆలయం దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఆదివారంరాత్రి పట్టణంలోని పలు వీధులలో మైక్‌సెట్‌లు, డీజేలు ఏర్పాటు చేసుకొని 2023 సంవత్సరానికి తెలుపుతూ డ్యాన్స్‌లు,నృత్యాలు, కోలాటాలు ఆడుతూ హోరెత్తించారు. బాణాసంచా కాల్చారు. నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేస్తూ ఒకరికొకరు అలయి, బలాయి తీసుకున్నారు. 2022 డిసెంబర్ 31వ తేదీ కి ముగింపు పలుకుతూ పట్టణంలో వివిధ సంఘాల యూత్ సభ్యులు, విద్యార్థులు, ఉద్యోగులు విందు వినోదాలకి ప్రాధాన్యతనిచ్చారు.వైన్‌షాపుల వద్ద, చికెన్,మటన్ షాపులలో రద్దీ కనిపించింది. వివిధ రకాల రంగుల కలర్లు బుక్క గులాల షాపులలో కొనుగోలు చేశారు.మధ్య రాత్రి నుండి తెల్లవారుజాము వరకు వాకిళ్లలో వివిధ రకాల రంగులతో ముగ్గులను వేశారు.

వినియోగదారులకు ఆఫర్లు

బేకరీలలో వినియోగదారులకు కూల్ కేకులు కొనుగోలు చేస్తే వాటితో పాటు బిర్యాని, ఐస్ క్రీములు ఆఫర్ సైతం వినియోగదారులకు ఇస్తామని కేక్ షాప్ యజమానులు వాట్సాప్‌లలో ప్రచారం సైతం నిర్వహించారు. పాత సంవత్సరానికి ముగింపు పలుకుతూ కొత్త సంవత్సరానికి స్వాగతం చెబుతూ వివిధ రాజకీయ పార్టీల ప్రజా ప్రతినిధులు, పార్టీ సభ్యులు ఫ్లెక్సీలతో పట్టణంలో హోరెత్తించారు.ఎస్ఐ,ఎండి. ఇద్రిస్ ఆధ్వర్యంలో పోలీసులు బందోబస్తుచర్యలు చేపట్టారు.

ఆలేరు నియోజకవర్గ ప్రజలకు ఆదివారం ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ గొంగిడి సునీత, డీసీసీబీ చైర్మెన్ గొంగిడి మహేందర్‌రెడ్డి, సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఎండి జహంగీర్, సీపీఐ జిల్లా కార్యదర్శి గోదా శ్రీరాములు,మాజీ శాసనసభ్యులు, జిల్లా జడ్పీ ఫ్లోర్ లీడర్ డాక్టర్ కె.నగేష్, టిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు బూడిద భిక్షమయ్యగౌడ్, భువనగిరి మాజీ పార్లమెంటు సభ్యులు బూర నర్సయ్యగౌడ్,టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శులు జనగాం ఉపేందర్‌రెడ్డి, బీర్ల ఫౌండేషన్ చైర్మెన్ బీర్ల ఐలయ్య,రాష్ట్ర మహిళా ఉపాధ్యక్షురాలు బండ్రు శోభారాణి, ఆలేరు మాజీ మార్కెట్ కమిటీ చైర్మెన్ పడాల శ్రీనివాస్, బీజేపీ రాష్ట్ర నాయకులు దొంతిరి శ్రీధర్‌రెడ్డి, ఆలేరు నియోజకవర్గ ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.ప్రజలందరూ యాదాద్రి లక్ష్మీనర్సింహస్వామి ఆశీర్వాదంతో మరింత అభివృద్ధి చెందాలని కోరారు.ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వవిప్ గొంగిడి సునీత, డీసీసీబీ చైర్మెన్ గొంగిడి మహేందర్‌రెడ్డి మాట్లాడుతూ ఆలేరు అభివృద్ధే ధ్యేయంగా ముందుకు సాగుతున్నామన్నారు.నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో ముందంజలో తీసుకెళ్లడానికి అహర్నిశలు కృషి చేస్తామని తెలిపారు.రానున్న రోజుల్లో ఆలేరు ప్రజలకు మరింత సేవ చేసే అవకాశం కల్పించాలని లక్ష్మీనర్సింహస్వామిని కోరుకుంటున్నామని పేర్కొన్నారు.

తెలంగాణ వ్యవసాయ కార్మిక రాష్ట్ర కార్యదర్శిగా కొండమడుగు నర్సింహ

నవతెలంగాణ-భువనగిరి



తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర మూడవ మహాసభల్లో యాదాద్రి భువనగిరి జిల్లా నుండి రాష్ట్ర కార్యదర్శిగా కొండమడుగు నర్సింహ,రాష్ట్ర కమిటీ సభ్యులుగా బొల్లు యాదగిరి, జెల్లెల్ల పెంటయ్య, గంగాదేవి సైదులు, రాచకొండ రాములమ్మను ఎన్నుకున్నారు.ఈ సందర్భంగా కొండమడుగు ఆదివారం మాట్లాడుతూ డిసెంబర్ 29,30,31 తేదీలలో ఖమ్మం పట్టణంలో నిర్వహించిన తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర మూడవ మహాసభలు అత్యంత జయప్రదంగా జరిగాయన్నారు.సభల సందర్భంగా అనేక తీర్మానాలు చేయడం జరిగిందని, ప్రధానంగా జాతీయ గ్రామీణ ఉపాధిహామీ చట్ట పరిరక్షణ కోసం, ఉపాధి హామీ పనిని 100 నుండి 200 రోజుల వరకు పని దినాలు పెంచాలని రోజుకూలి 600 రూపాయలు ఇవ్వాలని తీర్మానించామన్నారు.ఉదయం, సాయంత్రం కూలీలను ఫొటో తీసే విధానాన్ని ఎత్తివేయాలని, ప్రమాద బీమా సౌకర్యము కల్పిం చాలని, పెండింగ్ బిల్లులు విడుదల చేయా లని, పని ప్రదేశాలలో మౌలిక సమస్యలు పరిష్కారం చేయాలని తీర్మానించామన్నారు. రాష్ట్ర వ్యాప్త ంగా మిగులు భూములు పేదలకు పంచా లని, ఇండ్ల స్థలాల కోసం ప్రతి పేదవారికి 150 గజాల స్థలం ప్రభుత్వ భూమిని ఇవ్వాలని, లేని దగ్గర కొనుగోలు చేసి ఇవ్వాలని, ఇంటి స్థలం ఉన్న వారికి ఇంటి నిర్మాణానికి 5 లక్షల రూపాయలు ఇవ్వాలని తీర్మానించామన్నారు. ప్రభుత్వ హాస్పిటల్స్‌లో అన్ని రకాల జబ్బులకు వైద్యంఅందించాలని, ప్రభుత్వ హాస్పిటళ్లలో ఖాళీగా ఉన్న డాక్టర్ పోస్టులను సిబ్బందిని నియమించాలని, ప్రభుత్వ పాఠశాలలో ఖాళీ టీచర్ పోస్టులను భర్తీ చేసి అందరికీ ఎల్కేజి నుంచి పీజీ వరకు ఉచిత విద్యను అందించాలని, కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నూతన విద్యా విధానాన్ని రద్దు చేయాలని తీర్మానిం చామన్నారు.కనీస కూలి రేట్లను ప్రభుత్వం నిర్ణయించి అమలు చేయాలని, కులాంతర వివాహితుల రక్షణ చట్టం చేయాలని, పేదలు దళితులు నివసించే వాడలను ప్రత్యేక నిధులు కేటాయించి అభివృద్ధి చేయాలని, ప్రభుత్వ భూములను సాగు చేసుకుంటున్నా పేదలందరికీ నూతన పాసుబుక్కులు ఇవ్వాలని తీర్మానించా మన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం భూమిలేని దళిత గిరిజనులకు ఐదు ఎకరాల చొప్పున రైతుబంధు ఇవ్వాలని తీర్మానాలు చేయడం జరిగిందన్నారు.వీటి అమలు కోసం రానున్న కాలంలో జిల్లా వ్యాప్తంగా సంఘం ఆధ్వర్యంలో పోరాటాలు కొనసాగిస్తామని తెలిపారు.

ప్రజల పక్షాన నిలబడ్డది ఆరుట్ల దంపతులు

- సీపీఐ జిల్లా కార్యదర్శి గోదా శ్రీరాములు

నవతెలంగాణ-ఆలేరురూరల్



ఆనాడు నైజాం పోరాటంలో రాజరిక వ్యవస్థలో జరుగుతున్న అన్యాయమును చూసి పేద ప్రజల పక్షాన నిలిచిన వారు ఆరుట్ల దంపతులు అని సీపీఐ జిల్లా కార్యదర్శి గోదా శ్రీరాములు అన్నారు.ఆదివారం మండలంలోని కొలనుపాక గ్రామంలో ఆరుట్ల కమలాదేవి 23వ వర్ధంతి సందర్భంగా సీపీఐ శాఖ కార్యదర్శి అధ్యక్షతన ముందుగా స్థూపాలకు పూలమాలలేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా శ్రీరాములు మాట్లాడుతూ దున్నేవాడిదే భూమి కావాలని, వెట్టిచాకిరి వ్యవస్థను రద్దు చేయాలని భూస్వాములను, రజాకార్లను తెలంగాణ నుండి వెళ్లగొట్టిన చరిత్ర ఆరుట్ల దంపతులకు దక్కిందన్నారు.ఇప్పుడున్న ప్రభుత్వాలు ప్రజలకు ఇచ్చిన హామీలను అమలుచేయకుండా తన సొంత పార్టీల కోసం ప్రభుత్వాలు నడపడం సిగ్గుగా ఉందన్నారు.అదేవిధంగా అర్హులైన పేదలకు ఇండ్ల స్థలాలు, డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు, విద్యా, వైద్యం ప్రజలకు అందే విధంగా చూడాలని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో పార్టీ కార్యవర్గ సభ్యులు చెక్క వెంకటేష్, రైతుసంఘం జిల్లా నాయకులు కొల్లూరు రాజయ్య ,మండల కార్యదర్శి చౌడబోయిన కనకయ్య, ఆరుట్ల సుశీలదేవి,శాఖ నాయకులు పోతు ప్రవీణ్,మాటూరి జానమ్మ, అన్నం వెంకట్, గొట్టిపాముల శ్రీనివాసు, చౌడబోయిన పరుశరాములు తదితరులు పాల్గొన్నారు.

శ్రీ మత్స్యగిరి ఆలయంలో ప్రత్యేకపూజలు

నవతెలంగాణ-వలిగొండరూరల్



మండలంలోని వెంకటాపురంలో గల శ్రీ మత్స్యగిరి లక్ష్మీ నర్సింహ స్వామి ఆలయంలో రామన్నపేటకు చెందిన న్యాయమూర్తులు, ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి ప్రదీప్, అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి చందన ఆదివారం పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం ఆలయ పండితులు న్యాయమూర్తులను ఆశీర్వదించి తీర్థ ప్రసాదాలు అందజేసి,స్వామివారి మెమోంటో అందజేసి శాలువాలు, పులమాలలతో సత్కరించి ఆశీర్వదించారు.ఈ కార్యక్రమంలో ఎస్సై ప్రభాకర్, ఆలయ ధర్మకర్త సుంకి అజిత్, ఆలయ అర్చకులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



వృద్ధులకు, వికలాంగులకు చేతికర్రలు పంపిణీ
నవతెలంగాణ-ఆలేరురూరల్

ఆలేరు మండలం కొలనుపాక గ్రామమైన ఆమ్లెట్ గ్రామం బైరంనగరం, ధర్మారెడ్డిగూడెంలలో ఆరుట్ల కమలాదేవి 23వ వర్ధంతి సందర్భంగా 100 మంది వృద్ధులకు, వికలాంగులకు ఆదివారం ఆరుట్ల ఫౌండేషన్ సభ్యులు చేతికర్రలు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ చైర్మెన్ సుశీలదేవి, మమత ,రాజయ్య, శ్రీను ,శ్రీరామ్, శ్రీధర్, వృద్ధులు, వికలాంగులు తదితరులు పాల్గొన్నారు..



రేవంత్‌రెడ్డికి పుష్పగుచ్ఛం అందించిన ఉపేందర్‌రెడ్డి
నవతెలంగాణ-ఆలేరురూరల్

2023 నూతన సంవత్సర సందర్భంగా ఆలేరు మండలం కొల్లూరు గ్రామానికి చెందిన టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శి జనగాం ఉపేందర్‌రెడ్డి ఆదివారం తెలంగాణకాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షులు రేవంత్‌రెడ్డిని వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. పుష్పగుచ్ఛం అందజేసి సన్మానించారు ఈ కార్యక్రమంలో కొల్లూరు గ్రామ శాఖ అధ్యక్షుడు జనగాం శ్రీపాల్‌రెడ్డి,మాజీ సర్పంచ్ పిల్లలమర్రి శంకరయ్య, పాలసెంటర్‌మాజీ చైర్మెన్ గాజుల దశరథ,పార్టీ నాయకులు దీప, గణేష్, రంగయ్య ,రవి,భిక్షపతి తదితరులు పాల్గొన్నారు.



ధనలక్ష్మీ ఫంక్షన్‌హాల్ నూతన క్యాలెండర్ ఆవిష్కరణ
నవతెలంగాణ-వలిగొండ రూరల్

మండలపరిధిలోని నర్సాపురం గ్రామంలో ధనలక్ష్మీ ఫంక్షన్‌హాల్ యజమాని కావటి లింగస్వామి యాదవ్ నూతన సంవత్సరం సందర్భంగా 2023 క్యాలెండర్‌ను ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ కావటి మత్సగిరి, గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



యాదగిరి జన్మదిన వేడుకలు
నవతెలంగాణ-ఆలేరురూరల్

కాంగ్రెస్ రాష్ట్ర కమిటీ సభ్యులు ఈసారపు యాదగిరి జన్మదిన వేడుకలను ఆలేరు మండలం మంతపురి గ్రామానికి చెందిన అసెంబ్లీ నియోజకవర్గ జనరల్ సెక్రెటరీ కర్రె అజయ్ ఆదివారం వారి నివాసంలో ఘనంగా నిర్వహించారు.కేక్ కట్ చేసి శాలువతో ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో పటేల్‌గూడెం గ్రామ శాఖ అధ్యక్షుడు బండ్రు జాంగిర్ ,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పర్రె రమేష్ ,స్వామి తదితరులు పాల్గొన్నారు.



సీపీఐ నాయకులు అంజయ్యకు ఘననివాళి
నవతెలంగాణ-వలిగొండరూరల్

మండలంలోని వెంకటాపురంకు చెందిన సీపీఐ సీనియర్ నాయకుడు కాడిగళ్ల అంజయ్య ఇటీవల అనారోగ్యానికి గురై ఆదివారం మృతిచెందడంతో వారికి పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో మృతదేహంపై పూలమాలలేసి నివాళులర్పించారు.మృతుని కుటుంబానికి పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో 25 వేల రూపాయల ఆర్థికసాయం అందజేశారు.ఈ కార్యక్రమంలో బోడ సుదర్శన్, ఉప్పల ముత్యాలు, ఎలగందుల అంజయ్య, పోలేపాక యాదయ్య, సలిగంజి వీరస్వామి, ఎల్లంకి మహేష్, కట్ల యాదగిరి, సల్వాద్రి రవీందర్, సాయికుమార్, వెంకటేశం,బొందయ్య తదితరులు పాల్గొన్నారు.